జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కృష్ణ | మంగళవారం 2 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక : 159 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

## దుర్మార్గాలపై యుద్ధం చేస్తూనే

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు



- వాళ్లు విధ్వంసం చేశారు.. బాగు చేసేందుకు మేము కష్టపడుతున్నాం
- ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేశారు
- పవర్ కోసం కోడికత్తి, గులకరాయి డ్రామాలు కూడా ఆడారు
- పేదల సేవలో కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- ఆ పార్టీ నేతలు అసత్య ప్రచారాలే పనిగా పెట్టుకున్నారని మండిపాటు

**చామవరం**

వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తే బాగు చేసేందుకు తాము రేయింబవళ్లూ కష్టపడాల్సి వస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం చామవరంలో సోమవారం నిర్వహించిన పేదల సేవలో కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని బాగు చేసేందుకు రాత్రింబవళ్లు మేం పనిచేస్తున్నాం. గత పాలకులు మాత్రం విధ్వంసాన్ని కొనసాగిస్తున్నారు. సుపరిపాలనను వెనక్కు లాగేందుకు గొడ్డలి పార్టీ కుట్రలు కుతంత్రాలు పన్నుతోంది. అందుకే ప్రస్తుతం ఉన్న ప్రతిపక్షాన్ని గొడ్డలి పార్టీ అంటున్నాం. బాబాయి వివేకానందరెడ్డిని హత్యచేసి గుండెపోటు అన్నారు. పోస్టుమార్టం తర్వాత తెలిసింది గొడ్డలితో నరికి చంపారని. మానాన్న చనిపోయారు ఇప్పుడు చిన్నాన్న కూడా చంపేశారని ఎక్కడికక్కడ డ్రామాలు ఆడారు. ఒక్క ఛాన్స్ అన్నారు మోసం చేశారు. కోడికత్తి, గులకరాయి డ్రామాలు కూడా ఆడారు. ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు - మిగతా3లో



## ఈ సారి యోగా
# రెండు వారాలు

- కోటి మందిని భాగస్వాములను చేసేలా చర్యలు
- రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఏర్పాట్లు
- ఏపీ యోగా ప్రచార పరిషత్ ఏర్పాటుకు సీఎం ఆమోదం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**అమరావతి**

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను రాష్ట్రంలో 'యోగాంధ్ర--2026' పేరుతో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్ అనే విశిష్ట నినాదంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) - మిగతా3లో




## దేశంలో జల వనరుల నిర్వహణ కోసం
# ఇస్రోతో కేంద్రం అగ్రిమెంట్

- దేశంలో కొత్త జల పరిశోధన కార్యక్రమాలకు నాంది
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకున్న కేంద్ర జలశక్తి శాఖ
- అగ్రిమెంట్‌పై సంతకాలు చేసిన ఇరువర్గాలు



## బీజేపీపై అన్నామలై
# అసంతృప్తి

- త్వరలోనే కొత్త పార్టీ- రెండు రోజుల్లో క్లారిటీ!
- తమిళనాట రాజకీయాల్లో కొత్త ప్రచారం
- బీజేపీని వీడి కొత్త పార్టీని స్థాపించనున్న అన్నామలై?
- దీనిపై ఆయన రియాక్షన్ ఏంటంటే?

# జమ్ముకశ్మీర్‌లో తగ్గిన ఉగ్రవాదం!

- మే నెలలో 'నో కిల్లింగ్స్?'
- గత 30 ఏళ్లలో మొదటిసారి ప్రశాంతత!
- జమ్ముకశ్మీర్‌లో 4,011 నుంచి 12కు పడిపోయిన వార్షిక మరణాలు
- ఉగ్రవాదం తగ్గిందా?



# మారుతున్న రియల్ ఎస్టేట్ ముఖచిత్రం...

- విశాఖ సహా ఈ 8 నగరాలపైనే అందరి దృష్టి!
- రియల్ ఎస్టేట్ పెట్టుబడులు మెట్రోల నుంచి టైర్-2 నగరాలకు మళ్లుతున్నాయి
- మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పథకాలు ఈ నగరాల పురోగతికి కారణం
- తక్కువ ధరల్లో ఆస్తులు, అధిక రాబడికి ఆస్కారం ఉండటంతో పెరుగుతున్న ఆసక్తి
- విశాఖపట్నం సహా దేశంలోని 8 నగరాలు రియల్ ఎస్టేట్ వృద్ధికి కేంద్రాలుగా మార్పు




# ఏఐ హబ్‌గా విశాఖ ఎదుగుదల



- ఎయిర్‌ట్రంక్ సీఈవోతో మంత్రి లోకేశ్ భేటీ
- ఏపీలో పెట్టుబడులకు ఆహ్వానం
- వివిధ దేశాల్లో డేటా సెంటర్లు నిర్వహిస్తున్న హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్
- ఏఐ, డేటా హైపర్‌స్కేల్ హబ్‌గా వైజాగ్ ఆవిర్భవిస్తోందన్న మంత్రి లోకేశ్

**ముంబై**

ప్రపంచవ్యాప్తంగా హైపర్‌స్కేల్ డేటా సెంటర్లను నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థ ఎయిర్‌ట్రంక్ సీఈవో రాబిన్ ఖుదాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ముంబైలో సమావేశమయ్యారు. ఆసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్, ఆస్ట్రేలియా, జపాన్, మలేషియా, హాంకాంగ్, సింగపూర్‌లలో భారీ డేటా సెంటర్లను ఎయిర్‌ట్రంక్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ 'ఏఐ, - మిగతా3లో



## దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో
# రాజ్యసభ ఎన్నికలు

- షెడ్యూల్ విడుదల
- దేశవ్యాప్తంగా 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం
- ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ద్వైవార్షిక ఎన్నికలు
- బీహార్, కర్ణాటకలో శాసనమండలి స్థానాలకు కూడా ఎన్నికలు
- జూన్ 18న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు
- కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా నోటిఫికేషన్ జారీ

## గ్రామాల్లో వనరులు వాడుకుంటూ పన్నులు
# కట్టకపోవడమేంటి?



- పరిశ్రమలు పన్ను చెల్లించకపోవడంపై పవన్ ఆగ్రహం
- పంచాయతీ పన్నులు వసూలైతే రూ.5,400 కోట్లకుపైగా వస్తాయని వెల్లడి
- రాజకీయ ఒత్తిళ్లున్నా పన్నుల విషయంలో ముందుకెళ్లాలని అధికారులకు ఆదేశం

**అమరావతి**

పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల పన్నుల వసూళ్లపై అధికారులతో సమీక్షించారు. పరిశ్రమలు, ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి పన్ను వసూళ్లు ఎందుకు సరిగా ఉండటం లేదని అధికారులను అడిగారు. రాజధాని నుంచి ఉన్నతాధికారులతో కలిసి పవన్ నిర్వహించిన సమీక్షలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అధికారులు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. తమ ప్రాంతాల్లో పన్ను వసూళ్ల వివరాలను - మిగతా3లో

# అభివృద్ధి సంక్షేమానికి చిరునామా ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు





**కొత్తగా 5606 మందికి స్పౌస్ వితంతువులపెన్షన్లు మంజూరు. చేసిన చంద్రబాబునాయుడు**

**గాజుల ఖాదర్ భాషతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు**

**రాయచోటి జూన్ 1 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మంచి మనసు ఆయన కృషివల్లే పెన్షన్ దారుల ఇళ్లల్లో సుఖసంతోషాలు తో హాయిగా ఉన్నారు అని గాజుల ఖాదర్ బాషాపేర్కొన్నారు.సోమవారం నాడు ముఖ్యమంత్రి వర్యులునారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గా జుల ఖాదరబాద్ ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపెన్షన్లపై ప్రభుత్వం శుభవార్త అందించిందని జూన్ నెల నుండి కొత్తగా 5606 మందికి స్పౌస్ వితంతువుల పెన్షన్లు మంజూరు చేశారని గాజుల ఖాదర్బాషా తెలిపారు. జూన్ 1వ తేదీన 62.34 లక్షల మందికి పెన్షన్ల పంపిణీ నిమిత్తం 2728కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు ప్రతి ఇంటిలో వృద్ధులు వితంతువులు వికలాంగులు ఎంతో సంతోషంగా ఉన్నారని గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు ఐదు సంవత్సరాలచివరలో ఇచ్చారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెంటనే 4000 రూపాయలు ఒకేసారి వృద్ధులకు పెంచిన ఘనత నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని తెలిపారు.ఇకనైనా వైసిపి నాయకులు అభివృద్ధి గురించి ఆలోచించాలి వారి గుండెపై చేయి వేసుకొని చెప్పాలని వారికి సవాల్ విసిరారు అభివృద్ధి మీ ప్రభుత్వంలో జరిగిందా అభివృద్ధి గాని సంక్షేమంగానీ జరిగిందంటే కేవలం తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలోనే జరిగిందని తెలిపారు రాష్ట్రంలో ఎవరి నోట విన్నా కూడా అభివృద్ధికి చిరునామా ఎవరంటే చంద్రబాబు నాయుడు పేరు చెబుతున్నారని తెలిపారు వైసీపీలో జరిగిన అభివృద్ధి ఏమిటంటే భూకబ్జాలు కల్తీ మద్యం అమ్మకాలు మరియు మద్యం తయారీలు హత్యలు అక్రమ కేసులు వీటికివారికి సమయం సరిపోయిందని గాజుల ఖాదర్ భాష తెలిపారు. వైసీపీ నాయకుడు కూడా కల్లిబుల్లి మాటలు కట్టిపెట్టి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి సహకరించి వారు కూడా వృద్ధులు వితంతువుల దగ్గర దీవెనలు తీసుకుంటే మంచిదని హితవు పలికారు.

# బాధితులకు తక్షణ న్యాయమే లక్ష్యం

**చట్ట పరిధిలో సమస్యలు పరిష్కరించాలి**

**జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్**

**మదనపల్లె, జూన్ 01 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'కు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి దృష్టికి తీసుకెళ్లారు. స్వయంగా అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడిన ఎస్పీ , వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రధానంగా కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులపై వేధింపులు, గృహహింస, భూవివాదాలు, నకిలీ పత్రాల సృష్టి, అధిక వడ్డీల వేధింపులు, ఆన్‌లైన్ మరియు ప్రేమ పేరుతో జరిగిన మోసాలపై బాధితులు ఎస్పీ గారికి స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత అధికారులతో అప్పటికప్పుడే ఫోన్‌లో మాట్లాడి, బాధితులకు చట్ట పరిధిలో సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను వెంటనే జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చి తక్షణమే విచారణ జరపాలని అధికారులకు సూచిం చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు తమ స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ లేదా సబ్ డివిజన్ కార్యాలయాల్లో సైతం ఫిర్యాదు చేయవచ్చని, ఆయా ఫిర్యాదులను కూడా 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' అర్జీలుగానే పరిగణించి సకాలంలో న్యాయం చేస్తామని ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ప్రజలకు భరోసా ఇచ్చారు.



## రెడ్‌క్రాస్ సేవలకు మహిళా సంఘాల చేయూత

**ఏపీఎం దగ్గుబాటి సురేష్‌కు కలెక్టర్ వినోద్ కుమార్ అభినందన**



**బాపట్ల జూన్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**సేవా కార్యక్రమాల్లో మహిళా సంఘాల భాగస్వామ్యాన్ని పెంచుతూ రెడ్‌క్రాస్ ఉద్యమానికి విశేష సహకా రం అందించిన బాప ట్ల మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపీఎం) దగ్గుబాటి సురేష్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ మరియు రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. జిల్లా మహిళా సాధికార సంస్థ (డీఆర్‌డీఏ) ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. సింగయ్య మార్గదర్శకత్వంలో బాపట్ల మండలంలోని 600 మంది మహిళా సమాఖ్య సభ్యులను రెడ్‌క్రాస్ వాలంటీర్లుగా నమోదు చేసే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి సభ్యురాలి నుంచి వార్షిక విరాళంగా రూ.100 చొప్పున సేకరించి మొత్తం రూ.60 వేల నిధులను సమీకరించారు.సేకరించిన ఈ నిధులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రెడ్‌క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ పిన్ని బోయిన శ్రీమన్నారాయణకు అందజేశారు. మహిళా సంఘాలను సేవా కార్యక్రమాలతో అనుసంధానం చేసి రెడ్‌క్రాస్ కార్యకలాపాలకు బలోపేతం చేసినందుకు ఏపీఎం దగ్గుబాటి సురేష్ సేవలను కలెక్టర్ ప్రశంసించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ సేవలను గ్రామీణ స్థాయికి తీసుకెళ్లడంలో మహిళా సంఘాల పాత్ర కీలకమని అన్నారు.కార్యక్రమం అనంతరం ఏపీఎం దగ్గుబాటి సురేష్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారతతో పాటు సేవా భావనను పెంపొందించే దిశగా ఆదర్శప్రాయంగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు.

## అర్జీదారుల సమస్యలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి



**బాపట్ల జూన్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజల నుంచి అందే ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు.జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన 44 మంది అర్జీదారులు కుటుంబ వివాదాలు, భూ తగాదాలు, భార్యాభర్తల మధ్య సమస్యలు, ఆర్థిక మోసాలు తదితర అంశాలపై తమ ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.అలాగే పీజీఆర్ఎస్‌కు వచ్చిన వృద్ధుల సమస్యలను ప్రత్యేకంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలు ఒకే సమస్యతో పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా, క్షేత్రస్థాయిలోనే శాశ్వత పరిష్కారాలు చూపాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు సహా పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

# సక్సెస్ హై స్కూల్ పై అసత్య ప్రచారాలు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులపై

**కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు స్కూల్ కరస్పాండెంట్ వినతి**

**గుంతకల్లు జూన్ 1 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని సక్సెస్ హై స్కూల్ పై అసత్య ప్రచారాలు చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సక్సెస్ హై స్కూల్ కు సంబంధించిన అనుమతులు, వసతులు, మౌలిక సదుపాయాలు, ఆటస్థలాల ఫోటోలు, అవార్డుల కాపీలు ఆర్డీవో శ్రీనివాస్ కు సక్సెస్ హై స్కూల్ కరస్పాండెంట్ ఎ.సి. కేశవులు చూపిస్తూ వినతి పత్రం ఇచ్చారు. సక్సెస్ హై స్కూల్ కరెస్పాండెంట్ కేశవులు మాట్లాడుతూ పట్టణంలోని ఓ విద్యార్థి సంఘం నాయకుడు మా స్కూల్మీద వ్యక్తిగత కక్షపూరితంగా వ్యవహరిస్తూ మే 30న కొంత మంది విద్యార్థులను ఉసిగొల్పి "సక్సెస్ హైస్కూల్కు అనుమతులు లేవు, కనీస సౌకర్యాలు లేవు" అని "ఆటస్థలము లేదు, సౌకర్యాలు లేవు" అని మా స్కూల్ పరువు తీస్తూ ధర్నా చేయించారు. అలాగే మా స్కూలుకు హాస్టల్కు, స్కూలుకు ఏమాత్రం సంబంధం లేదు. పి. భాగ్యలక్ష్మి అనే మహిళ తన ఉపాధి కోసం స్కూల్ సమీ పంలోగల తన భవంతిలో గత సంవత్సరం హాస్టల్ నిర్వహించారు. ప్రస్తుతం వేసవి సెలవులు. కావున విద్యార్థులు ఎవరూ లేరు. కానీ నిర్వహిస్తున్నారని ఆరోపణ చేస్తున్నారు. ఈవిషయాన్ని సోషల్ మీడియా మరియు దినపత్రిక లద్వారా తప్పుగా ప్రచారం చేయించారు. అందువల్ల జూన్ 1 మా ప్రతివిద్యార్థి తల్లిదండ్రులు ఆందోళనతో నన్ను సంప్రదిస్తున్నారు. నా పరువు మరియు మా సక్సెస్ హైస్కూల్ పరువు తీసినట్ట యినది. వాస్తవానికి మా స్కూలునందు నర్సరీ నుండి 10వ తరగతి వరకు అన్ని అనుమతులు వున్నాయి. ఈ విషయం సదరు ఎంఈఓ కి కూడా తెలుసు. మరి సౌక ర్యాల విష యానికి వస్తే అత్యాధుని కమైన తరగతి



గదులలో ప్రతిగదికీ మానిటర్, సీసీకెమెరా, వాయిస్ కమాండ్ సిస్టం, ఫ్యాన్, లైట్లు వున్నాయి. ఆర్ ఓ వాటర్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, తదితర సౌకర్యాలు మరియు స్కూలుకు ప్రత్యేక మైన ఆటస్థలం, ఇండోర్ గేమ్స్కు స్థలం కలదు. మా స్కూల్ 1995న స్థాపించి నేటివరకు ఎటువంటి అభ్యం తరాలు లేకుండా చాలా గౌరవంగా ఎన్నో అవార్డులతో కొనసాగుచున్నది. కానీ ఇప్పుడు విద్యార్థి సంఘం నాయకులు వల్ల పరువు నష్టం జరిగినది. కావున మా స్కూల్ కు పరువు నష్టం కలిగిస్తున్న విద్యార్థి సంఘం నాయకుడి పూర్వాపరాలు తెలుసుకొని కఠిన చర్యలు తీసుకోగలరని ఆర్డీవోని కేశవులు కోరారు.

## ప్రభుత్వ మద్యం గోడౌన్‌కు ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలి

**-- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**మదనపల్లి, జూన్ 1 ప్రజా జ్యోతి** మదనపల్లి మండలం వలసపల్లి పంచాయతీ పరిధిలో ప్రస్తుతం ప్రభుత్వ మద్యం సరఫరా గోడౌన్‌ను ప్రైవేటు భవనాన్ని అద్దెకు తీసుకుని నిర్వహిస్తున్నారని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. ఈ మేరకు సోమవారం మదనపల్లి ఇంచార్జ్ తహశీల్దార్‌కు ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలకు సంబంధించిన గోడౌన్లు ప్రైవేటు భవనాల్లో నిర్వహించడం వల్ల ప్రతి నెలా భారీ మొత్తంలో అద్దె చెల్లించాల్సి వస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24 ప్రభుత్వ మద్యం గోడౌన్లు ఉండగా, వాటిలో దాదాపు 23 గోడౌన్లు ప్రభుత్వ స్థలాల్లోనే ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే మదనపల్లిలో మాత్రం ఇప్పటికీ సుమారు ఎనిమిది సంవత్సరాల నుండి ప్రైవేటు భవనంలో గోడౌన్ నిర్వహించడం వల్ల ప్రభుత్వంపై అనవసర ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధుల ఆదా దృష్ట్యా మదనపల్లి మండల పరిధిలో ప్రభుత్వానికి చెందిన సుమారు ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి, శాశ్వత భవనాలతో ప్రభుత్వ మద్యం గోడౌన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ స్థలంలో గోడౌన్ నిర్మాణం చేపడితే భవిష్యత్తులో అద్దె భారం తగ్గడంతో పాటు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కూడా సాధ్యమవుతుందని చెప్పారు. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా కోరినట్లు సాంబశివ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం భాషా, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరమల, ఆనంద్ హమాలీలు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు పివి రమణ

**లక్కిరెడ్డిపల్లె సీ ఐ**



**రాయచోటి జూన్ 1 ప్రజా జ్యోతి** రామాపురం ఏఎస్ఐగా పనిచేసిన పీవీ రమణ ఆదర్శ ప్రాయుడని లక్కిరెడ్డిపల్లె సీఐ రామకృష్ణ రాజు నాయక్ తెలిపారు.స్థానిక ఫయాజ్ కల్యాణమండపంలో సోమవారం జరిగిన పదవి విరమణ సభలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన రమణ జీవితం ఆరోగ్యంగా, ప్రశాంతంగా గడచి పోవాలని కోరారు.సొంత ప్రాంతంలో కానిస్టేబుల్ గా చేరి,హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ గా పదోన్నతి పొంది ఉద్యోగ విరమణ చేయడం తన అదృష్టమని పి.వి.రమణ చెప్పారు.ఆయనను బంధువులు మిత్రులు,సహచర పోలీసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎస్ ఐ భవాని,రామాపురం ఎస్ ఐ శివకుమార్,రాయచోటి అర్బన్ ఏ ఎస్ఐ వెంకట సుబ్బయ్య,డీ ఎస్పీ కార్యాలయం ఏఎస్ఐ పాపానాయక్,రాయచోటి పి ఎస్ హెడ్ కానిస్టేబుల్ జార్జ్,పోలీస్ వెల్ఫేర్ కాంటీన్ మదన్,కానిస్టేబుల్ దామోదర్,పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మండ్ల రెడ్డెన్న తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా తయారైన డ్రైనేజీ.





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.** పాతపట్నం మండలం రౌతు లక్ష్మి పురం గ్రామం హరిజన వీధిలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. చెత్తాచెదారం పూర్తిగా పేరుకుపోవడంతో మురికి నీరు రోడ్లపైకి వస్తుంది. ఆ రహదారి వెంట నడవాలంటే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా స్వర్ణవార్డు సిబ్బంది స్పందించి ఈ సమస్యను పరిష్కరిస్తారని ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రతి అర్జీని నిర్ణిత సమయంలో పరిష్కారం చూపాలి

**- తహసీల్దార్ సంజీవ రెడ్డి,ఎంపీడీఓ సుబ్బారెడ్డి**



**దువ్వూరు,జూన్ 01 ( ప్రజా జ్యోతి)** మీకోసం కార్యక్రమంలో ప్రజలు సమస్యలను అర్జీలు వేగవంతంగా పరి ష్కరించాలని దువ్వూ రు తహసీల్దార్ సం జీవ రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి అధికారులకు సూ చించారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల మండల అధికారులు అధికారులకు నిర్ణిత సమయంలో పరిష్కారం చూపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో అమర్నాథ్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ సుబ్రమణ్యం,ఆర్డబ్ల్యూఎస్ ఎఈ శివకుమార్,ఏపీఓ లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

# గౌరీదేవిపేటలో తీరిన 'లో వోల్టేజ్' సమస్య

**ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి చొరవతో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు**

**వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు కృషికి గ్రామస్తుల ప్రశంసలు**

**ఎటపాక, జూన్ 01 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలోని గౌరీదేవిపేట గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న లో వోల్టేజ్ విద్యుత్ సమస్యకు సోమవారం శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో గృహోపకరణాలు సరిగా పనిచేయక, ప్రజలు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో నెలకొన్న లో వోల్టేజ్ సమస్య పూర్తిగా తొలగిపోయి, విద్యుత్ సరఫరా మెరుగుపడిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపడం తమ బాధ్యత అని అన్నారు. గ్రామస్తుల ఇబ్బందులను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే



మిరియాల శిరీషదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, ఎటపాక విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తులు, మహిళలు, కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము, మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు, ఉపసర్పంచ్ నరసింహారావు, పార్టీ నాయకులు చంద్రు రాజా, ముక్కెర భద్రరావు, ఎస్కే రఫీ, దారోగా రామారావు, మల్లెల లక్ష్మణరావు, గొడుగు హరినాథ్, గొల్లపల్లి నారాయణ, కాసర్ల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరంలో ఘనంగా పింఛన్ల పంపిణీ

**లబ్ధిదారులకు స్వయంగా అందజేసిన**

**టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య**

**ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందడమే లక్ష్యం**

**ఆనందం వ్యక్తం చేసిన వృద్ధులు, వికలాంగులు**

**ఎటపాక, జూన్ 01 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో సోమవారం సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి, లబ్ధిదారులకు పింఛన్లను స్వయంగా అందజేశారు. గ్రామంలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ సొమ్మును చేరవేస్తూ, వారి యోగక్షేమాలను, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకు న్నారు..ఈ సందర్భంగా బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత పింఛన్లు మరియు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ, పారదర్శకంగా చేరేలా తమ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు, వృద్ధులకు అండగా నిలవడమే తమ ధ్యేయమన్నారు. గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. నెల నెలా సకాలంలో పింఛన్ డబ్బులు అందుతుండటంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. నేరుగా తమ వద్దకే వచ్చి



పింఛన్లు అందజేస్తూ, సమస్యలు తెలుసుకుంటున్నందుకు ప్రభుత్వానికి, నాయకుడు బొల్లా పుల్లయ్యకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌లో రైతుల సమస్యలను పరిష్కరించాలి





**--ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.**

**రాయచోటి జూన్ 01 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి ఆర్ డి ఒ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అక్కడ విధుల్లో ఉన్న అధికారికి రైతులు ఖరీఫ్ వ్యవసాయం ప్రారంభించడానికిగల సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఐ ల ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ, రబీ సీజన్ ముగిసి, జూన్ 1వ తేదీ నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను 90 శాతం సబ్సిడీతో అందించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులు తీసుకున్న పంట రుణాలను రూ.2 లక్షల వరకు మాఫీచేసి, కొత్త పంట రుణాలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. వ్యవసాయానికి అవసరమైన అన్ని వనరులను సమకూర్చి రైతులను ఆర్థిక ఇబ్బందుల నుంచి కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాల నిధులను ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే విడుదలచేస్తే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రంగారెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.రైతుల ఆత్మహత్యలు నివారించాలంటే వ్యవసాయానికి అవసరమైన మద్దతు, పెట్టుబడి సాయం, రుణ సదుపాయాలు అందించాలని, రైతు సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సి పి ఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగల శ్రీనివాసులు, రైతు సంఘం రాయచోటి ఏరియా అధ్యక్షుడు వడ్లపూడి హరినాథ్ నాయుడు, కె. వెంకటరమణ, రామాపురం మండల అధ్యక్ష, కార్యదర్శులు నవీన్ కుమార్ రెడ్డి, షబ్బీర్ భాషా, కాంగ్రెస్ నాయకుడు చెన్నకృష్ణ, రామాపురం మండల నాయకుడు ఆంజనేయులు తదితరులు, రైతులు పాల్గొన్నారు

# నెరనికి గ్రామంలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా

**స్వంత ఖర్చులతో గ్రామంలో నీటిని సరఫరా చేసిన టిడిపి జిల్లా కార్యదర్శి బి.మల్లికార్జున**





**హోళగుంద,జూన్ 1, ప్రజా జ్యోతి న్యూస్ -** వేసవి తీవ్రతతో త్రాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న నెరనికి గ్రామ ప్రజలను తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి బి.మల్లికార్జున మానవత్వంతో సొంత ఖర్చులతో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు...తన సొంత ఖర్చులతో ట్రాక్టర్ల ద్వారా ప్రజలకు ఉచితంగా త్రాగునీటిని సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.గ్రామాల్లోని ప్రతి వీధికి ట్రాక్టర్ల ద్వారా నీటిని చేరవేస్తూ ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. తీవ్ర నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న సమయంలో, సకాలంలో స్పందించి తమకు నీటిని అందిస్తున్న టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి మరియు జిల్లా కార్యదర్శి బి. మల్లికార్జునలకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెంబూరు పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.** పాతపట్నం మండలం తెంబూరు పంచాయితీలో గల తెంబూరు, వెంకటాపురం, పెద్దసరి యాపల్లి గ్రామాలలో పాతపట్నం ఎంపీడీవో హెచ్ వి రమణ మూర్తి, డిప్యూటీ ఎంపీడీవో బి కృష్ణారావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల ఒకటవ తేదీ అర్హులైన నిరుపేదలకు అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సోమవారం అర్హులైన నిరుపేదల ఇంటి వద్దకే వెళ్లి గ్రామ సచివాలయ అధికారుల సమక్షంలో వారికి నేరుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెంబూరు సచివాలయం అధికారులు, తెంబూరు పెద్దసరియా పల్లి గ్రామ కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతులు లేని సక్సెస్ ప్లే స్కూల్, పల్లవి హై స్కూల్ హాస్టల్స్ ను సీజ్ చేయాలి

**అక్రమ హాస్టల్స్ పై విద్యాశాఖ ఉక్కుపాదం మోపాలి**




**పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం** గుంతకల్లు జూన్ (ప్రజా జ్యోతి): పట్టణంలో అనుమతులు లేని సక్సెస్ ప్లే స్కూల్, పల్లవి హై స్కూల్ హాస్టల్స్ ను సీజ్ చేసి, అక్రమ హాస్టల్స్ పై విద్యాశాఖ ఉక్కుపాదం మోపాలని సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి ఆర్డీవో శ్రీనివాస్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో రాజేంద్రనగర్ లో సక్సెస్ హై స్కూల్, అదేవిధంగా కసాపురం రోడ్డు నందు పల్లవి హై స్కూల్ లో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇలాంటి అనుమతులు లేకుండా బిల్డింగ్ స్ట్రక్చర్ లేకుండా ఒకే బిల్డింగ్ లోనే బాల, బాలికలకు హాస్టల్స్ ను నిర్వహించుకొని. వేలకు వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ అదే విధంగా ఆ యొక్క హాస్టల్స్ లో సరైనటు వంటి భోజనం కూడ నిర్వ హించుకోకుండా. విద్యార్థి విద్యార్థులను చాలా ఇబ్బందులకు గురి చేస్తూ వేళ్ళకు వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తు. అక్రమంగా హాస్టల్స్ నిర్వహించుకొని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కినటువంటి సక్సెస్,పల్లవి హై స్కూల్ పైన తక్షణమే చర్యలు తీసుకొని. అదే విధంగా ఎలాంటి అనుమ తులు లేకుండా పల్లవి,సక్సెస్ ప్లే హై హై స్కూల్స్ లో నిర్వహించుకున్న హాస్టల్స్ ను వెంటనే సీట్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా మేము డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో నా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి.రాజేష్, పి.డి.ఎస్.యు పట్టణ నాయకులు సాయి, ప్రభాస్, కమల్, అరవింద్, రోహిత్, వినయ్, పవన్, సంతోష్, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధిగా వై. భీమలింగ ఎన్నిక



**గుంతకల్లు జూన్ 1 (ప్రజా జ్యోతి):** మే 31 తేదీ న హైదరాబాదులో జరిగిన ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ ఉసురు పాటి బ్రహ్మయ్య గుంతకల్లు పట్టణానికి చెందిన వై.భీమ లింగాన్ని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికారి ప్రతినిధిగా నియమిం చడం జరిగింది. భీమలింగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం గత 20 సంవత్సరాలు గా పోరాటాలు చేస్తూ జాతీయ, రాష్ట్ర కమిటీ ఏ పిలుపు ఇచ్చినా ఆ పిలుపును అందుకొని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముందు ఉంటూ అలాగే దళిత గిరిజనులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగితే బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటూ, అలాగే గ్రామాలలో ఉన్నటువంటి దళిత గిరిజనులను చైతన్య పరచడంలో ముందుంటున్నం దున ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప కులు మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య గారు నన్ను ఎమ్మార్పీఎస్ జాతీయ అధికారి ప్రతినిధిగా నియమించడం జరిగిందని, నాపై నమ్మకంతో నాకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధిగా నియమించినందున వారి నమ్మకాన్ని వమ్ము చేయ కుండా జాతి పక్షాన నిలబడి రెండు తెలుగు రాష్ట్రాలలో పర్యటించి ఎమ్మార్పీఎస్ ను గ్రామస్థాయి నుండి బలోపే తం చేసి జాతిని ముందుకు తీసుకెళ్తానని తెలియజేస్తూ నాకు ఈ పదవి ఇచ్చినందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య కి ప్రత్యేకంగా పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# గన్నవరంలో చీకట్లకు చెక్.. వెలుగుల బాట పట్టిన ప్రధాన రహదారి!

**బొల్లా పుల్లయ్య చొరవతో సోలార్ వీధిలైట్ల ఏర్పాటు**

**హెచ్ఎం క్లాజ్ కంపెనీ సహకారంతో తీరిన గ్రామస్తుల చిరకాల కోరిక**



**ఎటపాక, జూన్ 01 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ప్రజలను వేధిస్తున్న చీకటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య ప్రత్యేక చొరవతో పాటు హెచ్ఎం క్లాజ్ కంపెనీ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల సహకారంతో గ్రామ ప్రధాన రహదారిపై సోలార్ వీధిలైట్లను ఏర్పాటు చేశారు. ఆదివారం మెయిన్ రోడ్డు నుంచి గ్రామ టవర్ వరకు ఏర్పాటు చేసిన ఈ వీధిలైట్లను ప్రారంభించడంతో ఆ ప్రాంతమంతా వెలుగులతో కళకళలాడింది. గతంలో గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి రాత్రి వేళల్లో పూర్తిగా చీకటిగా మారేది. బస్సుల నుంచి దిగి గ్రామానికి వెళ్లే ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. రాత్రి సమయంలో పాములు, తేళ్లు వంటి విషకీటకాల భయంతో పాటు రోడ్డుపై చెట్లు విరిగిపడినా గుర్తించలేని పరిస్థితి ఉండేది. ఈ సమస్యలతో గ్రామస్తులు రాత్రివేళ బయటకు రావడానికి కూడా భయపడేవారు. గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించిన టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య హెచ్ఎం క్లాజ్ కంపెనీ యాజమాన్యంతో చర్చించి, వారి సీఎస్ఆర్ నిధుల ద్వారా సోలార్ వీధిలైట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయించి గ్రామానికి శాశ్వత పరిష్కారం అందించారు. ఈ సందర్భంగా బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ, “చాలా కాలంగా గ్రామస్తులను వేధిస్తున్న సమస్యను కంపెనీ ప్రతినిధుల సహకారంతో పరిష్కరించడం ఆనందంగా ఉంది. గ్రామాభివృద్ధికి ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతాం” అని తెలిపారు. వీధిలైట్ల ఏర్పాటుతో రాత్రివేళల్లో రాకపోకలు సులభతరమయ్యాయని, తమ భయాందోళనలు తొలగిపోయాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించిన బొల్లా పుల్లయ్యకు, ఆర్థిక సహకారం అందించిన హెచ్ఎం క్లాజ్ కంపెనీ యాజమాన్యానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, హెచ్ఎం క్లాజ్ కంపెనీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుప్పలు ఇలా, ప్రయాణం ఎలా



**దువ్వూరు, జూన్ 01 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలో రైతులు పొలాల్లో పండించిన పంటను రహదారిపై ఆరబెట్టుకోవడంతో వాహనదారులకు ప్రయాణం చాలా కష్టంగా మారింది. రైతులు తమ పంటను దిగుబడులను ఆరబెట్టేందుకు కలాలు లేక రోడ్డుపై ఆరబెట్టుకుంటున్నామని రైతులు అంటున్నారు. రోడ్డుకు ఎక్కువ శాతం రైతులు పంటను ఆరబెట్టుకుని,మరి రోడ్డుకు రాళ్లు కూడా అడ్డం పెడుతున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. తమ పని అయినా అనంతరం ఆ రాళ్ళు,మట్టి రోడ్డుపై వదిలిపెట్టి జరుగుతుంది. అలాగే పెట్టడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహనదారులు చెప్పుతున్నారు.తమ సొంత లాభం కోసం ఇలా సంవత్సరానికి ఆరు నెలలు గుడిపాడు,పుల్లారెడ్డి పేట చుట్టుపక్కల గ్రామాల రైతులు పంటను ఆరబెట్టుకోవడంతో ప్రయాణం ఇబ్బందిగా మారింది. ఇది ఇలా ఉంటే ఏకంగా గుడిపాడు గ్రామంలోని ఆర్టీసీ బస్సులే రావడం లేదు అంటూ,ఆ గ్రామ ప్రజలు చెప్పుతున్నారు.అలాగే రైతులకు పంట పండించిన ధాన్యంను ఆరబెట్టుకొనుటకు ప్లాట్ ఫారం లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# గౌరీదేవిపేటలో ఘనంగా పింఛన్ల పంపిణీ

**లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేసిన అమరవరపు రాము**

**ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు చేరేలా కృషి**



**ఎటపాక, జూన్ 01 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గౌరీదేవిపేట గ్రామంలో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరీదేవిపేట తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు రాము పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్ సొమ్మును అందజేసిన ఆయన, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఉన్న పలు స్థానిక సమస్యలపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా అమరవరపు రాము మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతి, వివక్ష లేకుండా పారదర్శకంగా అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. పింఛన్లు సకాలంలో అందుకోవడంతో గ్రామ వృద్ధులు, ఇతర లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. తమ ఇళ్ల వద్దకే వచ్చి పింఛన్ అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హోళగుందలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు





**హోళగుంద, జూన్ 1 (ప్రజా జ్యోతి న్యూస్):** హోళగుంద మేజర్ గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పంచాయతీ అభివృద్ధి అధికారి (పి డి ఓ) రాజశేఖర్ గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని పలు కాలనీల్లో పారిశుధ్య కార్మికులు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను చేపట్టారు.గ్రామంలోని పలు కాలనీల్లో పేరుకుపోయిన పారిశుధ్య లోపాలను నివారించడమే లక్ష్యంగా పనులు చేపట్టారు.ఇందులో భాగంగా స్థానిక నీలకంఠేశ్వర గుడి వద్ద డ్రైనేజీల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని కార్మికులు పూర్తిగా తొలగించారు. మురికినీరు రోడ్లపైకి చేరి ప్రజలకు ఇబ్బంది కలగకుండా, డ్రైనేజీలు సాఫీగా సాగేలా తగిన ఏర్పాట్లు చేశారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని, డ్రైనేజీల్లో చెత్త వేయకుండా పంచాయతీ సిబ్బందికి సహకరించాలని ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ కోరారు.

# భీంపోలు పంచాయితీ మహిళా కార్యదర్శి పై తెలుగుదేశం పార్టీ పంచాయతీ అధ్యక్షుడు కన్నయ్య



**కార్యదర్శి సింహాచలం ఫిర్యాదు. చర్యలు తీసుకోవాలని డిమాండ్.**

**అనంతగిరి మండలం. జూన్ 1. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. బీంపోలు పంచాయితీ మహిళా కార్యదర్శిగావిధులునిర్వహిస్తున్న కనకమహాలక్ష్మి విధుల నిర్వహణలో నిర్లక్ష్యం. అభివృద్ధి పనులలోజవాబుతారుతనం. వైసీపీ పార్టీ నాయకులకు అండగా నిలవడం తదితర అంశాలపై అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారికి తగు చర్యలుకోరుతూ వారం రోజుల క్రితం ఫిర్యాదు చేయడం జరిగిందని. బీం పోలు పంచాయతీ తెలుగుదేశం పార్టీ పంచాయతీ కమిటీ అధ్యక్షుడు మాదలకన్నయ్య. పార్టీ కార్యదర్శి సింహాచలం తదితరులు సోమవారం నాడు విలేకరులను కలిసి తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు యొక్క వివరాలు. గ్రామ సభ నిర్వహణ వివరాలు కోరితేనిర్లక్ష్య ధోరణితో మహిళా కార్యదర్శి వ్యవహరిస్తుందని కూటమి నాయకులకు సమాచారం అందించరని వై.సీ.పీ నాయకులకు సమాచారం అందిస్తూ సభలు. సమావేశాలు నిర్వహిస్తూ వైసీపీ నాయకులకు మద్దతు పలుకుతుందని టి.డి.పినాయకులు ఆరోపించారు. సదరు మహిళా కార్యదర్శి పై చేసిన ఫిర్యాదు గూర్చి ఎం.పీ.డీ.వో ను కలిసి వివరాలు కోరేందుకు కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు.

# సికిల్ సెల్ బాధితుడికి కూటమి ప్రభుత్వం అండ



**ఎన్టీఆర్ భరోసాతో నెలకు రూ.10 వేల పింఛన్**

**వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు చేతుల మీదుగా అందజేత**

**ఎటపాక, జూన్ 01 (ప్రజాజ్యోతి):** దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు తెలిపారు. గౌరిదేవిపేట గ్రామానికి చెందిన దారా సూరిబాబు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఆయనకు మంజూరైంది. సోమవారం ఎటపాక మండలం గౌరిదేవిపేటలో నిర్వహించిన కార్యక్రమంలో సూరిబాబుకు రూ.10 వేల పింఛన్ నగదును వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పింఛన్ అందుకున్న సూరిబాబు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం.. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యం





**ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**

**ఆలూరు మండలం అరికేర గ్రామంలో ఘనంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ**

**ఆలూరు/హోళగుంద ,జూన్ 01, ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్దే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఆలూరు మండలం అరికేర గ్రామంలో ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నిరూపించడానికి 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పెంపు మరియు పంపిణీ విధానమే నిదర్శనమన్నారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వారి ముంగిట్లోనే పింఛన్ డబ్బులను అందజేస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ దారులు ముఖాల్లో ఆనందం చూడటమే తమ లక్ష్యఅర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. వైకుంఠం జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పింఛన్ అందుకున్న వృద్ధులు, వికలాంగులు మరియు లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, వైకుంఠం జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తిమ్మాపురం గ్రామంలోని ఉపాధి హామీ పనులను

**పరిశీలించిన గుంతకల్లు సిపిఐ మండల పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు**

**గుంతకల్లు జూన్ 1 (ప్రజా జ్యోతి):** తిమ్మాపురం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం గుంతకల్లు సిపిఐ మండల పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే దేవేంద్ర, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి రాము రాయల్ మాట్లాడుతూ గ్రామాలలో వలసలు నివారిం చాలని ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులను కల్పించడం జరిగింది. ఇప్పుడు ఉన్నటు వంటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు ఉపాధి హామీ పథకాన్ని కొత్త చట్టం తీసుకువచ్చి నిర్వీర్యం చేస్తున్నాయి కనుక ఉపాధి హామీ కూలీలు చైతన్యం కావాలి ఉపాధి హామీ పని దినాలను 200 రోజులు కల్పించాలని దినసరి కూలీ 700 రూపాయలు ఇవ్వాలని గడ్డపారలు పనిముట్లు,



మెడికల్ కిట్లు, పని ప్రదేశంలో నీడ త్రాగు నీరు, ఉపాధి హామీ పనులను రైతాంగానికి అనుసంధానం చేయాలని లేనిపక్షంలో గుంతకల్లు మండలం లోని ఉపాధి హామీ కూలీల అందరిని కలుపుకొని గుంతకల్లు ఎంపీడీవో కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ చేతివృత్తుల సమైక్య మండల కార్యదర్శి గురుస్వామి, ఉపాధి హామీ కూలీ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సంక్షేమం,అభివృద్ధి కూటమి లక్ష్యం

**ఎన్టీఆర్ భరోసాతో పేదల జీవితాల్లో వెలుగులు**

**మండల క్లస్టర్ ఇంచార్జి ప్రహ్లాద రెడ్డి**



**హాలహర్వి మండలం. ప్రజాజ్యోతి** జూన్,1:- మాన్యశ్రీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ పెన్షన్లు భరోసా పథకం ద్వారా మన అవ్వ తాతలకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం భాగంగా ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు హాలహర్వి మండల పరిధిలోని పచ్చారపల్లి,బాపురం గ్రామంలో సోమవారం లబ్ధిదారుల అవ్వా తాతలు,వికలాంగులు, వితంతువులు ఇళ్లకు వెళ్లి మండల క్లస్టర్ ఇంచార్జి ప్రహ్లాద రెడ్డి పెన్షన్లు అందజేశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంక్షేమం, అభివృద్ధి కూటమి లక్ష్యం, ఎన్టీఆర్ భరోసాతో పేదల జీవితాల్లో వెలుగు సమాజంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు ఇతర అర్హులైన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపడుతోందన్నారు. ప్రజల ఇంటి వద్దకే పెన్షన్లు అందించడం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ నరేష్ , వెటర్నరీ డాక్టర్ మల్లికార్జున, నాయకులు పచ్చారపల్లి జనార్ధన ఆలూరు నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి, లింగారెడ్డి, హానుమంతప్ప,పోంపన్న గౌడ్, శ్రీరామ్, శివ కూమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పెన్షన్లు లబ్ధిదారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ జుయ్ పోలమ్మ గ్రామ దేవత ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్



**మెలియాపుట్టి (ప్రతినిధి) ప్రజాజ్యోతి జూన్ 01** పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలం జోడూరు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ జుయ్ పోలమ్మ గ్రామ దేవత ఉత్సవానికి గ్రామస్తులు ఆహ్వానం మేరకు ఉత్సవాల్లో పాల్గొని గ్రామ దేవత దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పాతపట్నం నియోజవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఎమ్మెల్యే గారితో పాటు మెలియాపుట్టి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## అచ్చంపల్లి లో ఘనంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు







**కంబదూరు జూన్ 1:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలంలోని అచ్చంపల్లి గ్రామంలో సోమవారం శ్రీభగీరథ మహర్షి జయంతిని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సమీపంలోని పెన్నా నది వద్ద నుంచి శ్రీ భగీరథ మహర్షి చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి గ్రామం వరకు ఘన ఊరేగింపు చేపట్టారు. మహిళలు కలశాలతో, యువకులు భక్తి గీతాలు, నినాదాలతో ఊరేగింపులో పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభ తీసుకొచ్చారు. గ్రామ వీధుల గుండా సాగిన ఈ ఊరేగింపులో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని భగీరథ మహర్షికి నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన చేసిన తపస్సు, గంగావతరణం విశిష్టతను స్మరించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం బనవాసిలో శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణ



**ఎమ్మిగనూరు జూన్ 01(ప్రజాజ్యోతి):** మండల పరిధిలో ని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) బనవాసిలో నూనెగింజల మిషన్ -- జాతీయ తేనెటీగల మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమం నేడు ప్రారంభమైంది. ఏడు రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణలో 30 మంది రైతులు, విద్యార్థులు మరియు యువకులు పాల్గొంటారని ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేనెటీగల పెంపకం తేనె ఉత్పత్తికే కాకుండా రైతులకు అదనపు ఆదాయ వనరుగా ఉపయోగపడుతుందని తెలిపారు. తేనెతో పాటు మైనం, రాయల్ జెల్లీ, పోలెన్ వంటి ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ, సబ్సిడీ పథకాలను వినియోగించుకుని యువత, మహిళలు ఈ రంగంలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏ.ఓ. శివ శంకర్ మాట్లాడుతూ తేనెటీగల పెంపకం ద్వారా పంటల దిగుబడి పెరగడంతో పాటు తేనె మరియు ఇతర ఉప ఉత్పత్తుల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. నాణ్యమైన తేనె ఉత్పత్తి చేసి బ్రాండింగ్, మార్కెటింగ్‌పై దృష్టి పెట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నైపుణ్య శిక్షకుడు శ్రీ వి. రమేశ్ గారు మరియు కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొని శిక్షణార్థులకు సాంకేతిక అవగాహన కల్పించారు.

# గొల్లప్రోలు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం

**గొల్లప్రోలు పట్టణం పరిశుభ్రమే ధ్యేయంగా కమిషనర్ :పి.శ్రీనివాస్**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణాన్ని పరిశుభ్రంగా మార్చడమే ధ్యేయంగా మున్సిపల్ అధికారులు చేపట్టిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా స్థానిక పెద్దవీధి పరిధిలో సోమవారం (లేదా వారం రోజు) ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి. శ్రీనివాసులు స్వయంగా పాల్గొని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

**రోడ్లు, డ్రైనేజీల శుభ్రత**

పెద్దవీధిలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లను పారిశుధ్య సిబ్బంది పూర్తిగా ఊడ్చి శుభ్రం చేశారు. రహదారుల పక్కన పేరుకుపోయిన మట్టి, వ్యర్థాలను మున్సిపల్ వాహనాల ద్వారా తరలించారు. అదేవిధంగా, వీధిలోని డ్రైనేజీ (పారుదల) కాలువల్లో పేరుకుపోయిన సిల్ట్ (మట్టి), ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, నీరు సజావుగా సాగిపోయేలా చర్యలు తీసుకున్నారు. దోమల నివారణకు గానూ బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది.

**అధికారుల పర్యవేక్షణ**

ఈ పారిశుధ్య పనులను కమీషనర్ పి. శ్రీనివాసులు దగ్గరుండి పరిశీలించారు. ప్రజారోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని, ప్రతి వీధిని పరిశుభ్రంగా ఉంచడమే 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ఇంచార్జి కె. రఘు ప్రసాద్ పాల్గొని వార్డుల్లోని పారిశుధ్య పరిస్థితులను పర్యవేక్షించారు. సానిటరీ సెక్రటరీలు పనులను సమన్వయం చేయగా, పారిశుధ్య కార్మికులు ఎత్తున పాల్గొని శ్రమించారు.

**ప్రజలకు కమిషనర్ పిలుపు**

ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇళ్ల నుంచి వచ్చే తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను డ్రైనేజీ కాలువల్లో వేయవద్దని, అలా వేయడం వల్ల కాలువలు పూడిపోయి మురుగునీరు రోడ్లపైకి చేరుతుందని పట్టణ పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు.

## సమీకృత వ్యవసాయ విధానాలపై 12 రోజుల శిక్షణ ప్రారంభం- కే రాఘవేంద్ర చౌదరి



ఎమ్మిగనూరు జూన్ 01(ప్రజా జ్యోతి): రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (RSETI) ఆర్థిక సహకారంతో, కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), బనవాసిలో గ్రామీణ రైతులు మరియు యువత కోసం సమీకృత వ్యవసాయ విధానాల అయిన గొర్రెల పెంపకం, ఆవుల పెంపకం మరియు పుట్టగొడుగుల పెంపకం పై 12 రోజుల శిక్షణ కార్యక్రమం నేడు ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమం 01-06-2026 నుండి 12-06-2026 వరకు నిర్వహించబడుతుంది. కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి రైతులు మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన డా. కే. రాఘవేంద్ర చౌదరి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, కేవీకే బనవాసి, మాట్లాడుతూ వ్యవసాయంలో స్థిరమైన ఆదాయం సాధించడానికి సమీకృత వ్యవసాయ విధానాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. పంటల సాగుతో పాటు పశుపోషణ, గొర్రెల పెంపకం మరియు పుట్టగొడుగుల పెంపకాన్ని అనుసంధానం చేయడం ద్వారా రైతులు ఏడాది పొడవునా ఆదాయం పొందవచ్చని వివరించారు. అలాగే గ్రామీణ యువత స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడానికి ఇటువంటి శిక్షణలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆచరణలో పెట్టి విజయవంతమైన వ్యవసాయ ఆధారిత వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు, నిపుణులు పాల్గొని శిక్షణార్థులకు సాంకేతిక మరియు ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు.

# కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఆత్మగౌరవ పోరాటం నేటితో సాకారమైంది. జూన్ 1వ తేదీ నుంచి విశాఖపట్నం రైల్వే డివిజన్, ఒడిశాలోని ఖుర్దా రోడ్ డివిజన్ పరిధి నుంచి అధికారికంగా కొత్తగా ఏర్పాటైన 'దక్షిణ కోస్తా రైల్వే జోన్' స్కోర్ పరిధిలోకి మారడం చారిత్రాత్మక ఘట్టం. ఈ అద్భుత విజయానికి అలుపెరుగని కృషి చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి వర్యులు శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గారికి కృతజ్ఞతగా స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.ఈ చారిత్రక విజయం తెలుగుదేశం పార్టీ 30 ఏళ్ల నిరంతర పోరాటానికి దక్కిన ప్రతిఫలమని నాయకులు కొనియాడారు. నాడు దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు ప్రారంభించిన ఉద్యమాన్ని, నేడు కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు పట్టుదలతో సాధించి ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఖుర్దా రోడ్ డివిజన్ నుండి విశాఖ డివిజన్‌కు మార్పు చెందడం వల్ల ఈ ప్రాంత రైల్వే సమస్యలు, ముఖ్యంగా రైల్వే గేట్ల వద్ద ఎదురవుతున్న ఇబ్బందులు త్వరితగతిన పరిష్కారమవుతాయని ధీమా వ్యక్తం చేశారు.ఈ ఘన కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీ పైల బాబ్జి, మహిళా అధ్యక్షురాలు బి.జయమ్మ,టిడిపి పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ అక్కంద్ర సన్యాసి నాగవంశం స్టేట్ డైరెక్టర్ మద్దు రామారావు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని, సంబరాలు జరుపుకున్నారు.

# సింటెక్ ట్యాంక్ ఏర్పాటుచేసి కాలనీలో మంచినీటి సమస్యను తీర్చాలి



**గుంతకల్లు జూన్ 1 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని ఆలూరు రోడ్లో గల రామిరెడ్డి కాలనీలో 100 కుటుంబాలు మంచినీటి కొరకతో తీవ్ర ఇబ్బంది పడుకున్నారని కావున చర్చి స్కూల్ వెళ్లే దారిలో ఉన్న మున్సిపల్ మంచినీటి బోర్ నుండి కాలువ ప్రక్క దారిలో రామిరెడ్డి కాలనీకి 80 మీటర్ల పైపులైన్ వేసి సింటెక్ ట్యాంకు ను ఏర్పాటు చేసి కాలనీలో మంచినీటి సమస్యను తీర్చాలని సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి కి వినతిపత్రం ఇచ్చారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల



**డోన్ (ప్రజాజ్యోతి) న్యూస్ జూన్ 1, జర్నలిస్ట్ని శ్రీను** నంద్యాల జిల్లాడోన్ పట్టణంలోని 2వ వార్డులో సోమవారంనిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు.ప్రతి పెన్షన్ మీ భరోసా ప్రతి రూపాయి మీ అండ అనే లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివలసలరామకృష్ణ నంద్యాలజిల్లాఉపాధ్యక్షులు వెంకటనాయినిపల్లె శ్రీను మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్ గౌడ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అచ్చుతాపురం గ్రామంలో ఘనంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ.



**ప్రజాజ్యోతిరిపోర్టర్:– యం.నరేష్.** పాతపట్నం మండల పరిధిలోని అచ్చుతాపురం గ్రామంలో సోమవారం 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. పాతపట్నం నియోజకవర్గ నాయకులు మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు పార్టీ ముఖ్య నాయకులు స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ అక్కంద్ర సన్యాసి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పారదర్శకంగా, గౌరవప్రదంగా అందిస్తున్నామని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఈ పింఛన్ నిధులు కొండంత అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.తమ ముంగిటకే వచ్చి పింఛన్ డబ్బులను అందజేయడం పట్ల అచ్చుతాపురం గ్రామ లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు స్థానిక నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక వార్డు ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చాగలమర్రిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ.



**చాగలమర్రి , జూన్ 01(ప్రజాజ్యోతి న్యూస్) ;** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాన్ని ప్రకారం ఆళ్ళగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచన మేరకు చాగలమర్రి పట్టణం నందు టిడిపి మైనారిటీ నాయకుడు 214 బూత్ ఇంచార్జి సయ్యద్ బషీర్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సయ్యద్ బషీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక పింఛను తీసుకుంటున్న వారికి ప్రభుత్వంచే ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ పంపిణీ జరుగుతుంది. జూన్ 1వ తేది సోమవారం గ్రామవార్డు సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు వెళ్లి నేరుగా పింఛన్ సొమ్మును అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ నాగవంశం కళ్యాణ మండపం నిర్మాణానికై రూ. 10 లక్షలు ప్రకటించిన ఎరుబోతు రమణారావు

- విజయవాడ ఏ. వి.ఎస్ రోడ్డు లో నూతన నాగవంశం కళ్యాణ మండపం నిర్మాణానికి చేయూత
- కలగానే మిగిలిపోతున్న నాగవంశం కళ్యాణ మండపం నిర్మాణం
- సుమారు 476 గజాల విస్తీర్ణంలో కళ్యాణ మండపం నిర్మాణ చేపట్టడమే ధ్యేయం
- భావితరాల అవసరాలకు అత్యాధునిక సౌకర్యాలతో కళ్యాణ మండపాన్ని నిర్మించాల్సి ఉంది
- ఈ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణా జిల్లాల నాగవంశీయులతో పాటు రాష్ట్ర వ్యాప్త నాగవంశీయులు, యువతీ యువకులు సహకారం అందించాలి - ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు
- చైర్మెన్ పిలుపు మేరకు లభించిన విశేష స్పందన
- ఉదారంగా విరాళాలు అందజేసిన పలువురు నాగవంశీయులు





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** నాగవంశం సామాజిక వర్గ అభివృద్ధికి ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు తన వంతు కృషి చేస్తున్నారు. విజయవాడ నగరంలో ఏ.వి.ఎస్ రోడ్డు డాక్టర్స్ కాలనీలో నాగవంశీయుల కోసం సుమారు 476 గజాల విస్తీర్ణంలో నాగవంశ కళ్యాణ మండపానికి స్థలం ఉన్న నిర్మాణానికి నోచుకోవడం లేదు. దీంతో కళ్యాణ మండపం నిర్మాణం చేపడితే నాగవంశీయుల ఐక్యతకు ,సామాజిక కార్యక్రమాలకు ,భావితరాల అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావించిన రమణారావు తన వంతు సహకరంగా రూ. 10 లక్షలు ప్రకటించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా నాగవంశం సంక్షేమ సంఘం నూతన కమిటీల ఎన్నిక ఏర్పాటుకు విజయవాడ లో జరిగిన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని నాగవంశ జాతి అభివృద్ధికి సంబంధించి మాట్లాడారు. విజయవాడ నగరంలోని ఏ.వి.ఎస్ రోడ్డు, డాక్టర్స్ కాలనీలో నాగవంశీయుల కోసం సుమారు 476 గజాల విస్తీర్ణంలో ఉన్న కళ్యాణ మండప స్థలం ప్రస్తుతం చిన్నచిన్న కార్యక్రమాలకు మాత్రమే పరిమితమైందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పూర్తి స్థాయి ఆధునిక సౌకర్యాలతో కూడిన ఏ.సి నాగవంశం కళ్యాణ మండప నిర్మాణం కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భావితరాల అవసరాలకు ఉపయోగపడే విధంగా అత్యాధునిక సౌకర్యాలతో కూడిన పూర్తి స్థాయి నాగవంశం కళ్యాణ మండపాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ మహత్తర లక్ష్య సాధనకు ఉమ్మడి కృష్ణాజిల్లాల నాగవంశీయులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాగవంశం కుల పెద్దలు, దాతలు, యువతీ యువకులు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.చైర్మన్ పిలుపుకు విశేష స్పందన లభించగా, కార్యక్రమంలో పాల్గొన్న నాగవంశం కుల పెద్దలు, నాయకులు, కమిటీ సభ్యులు ఉదారంగా ఆర్థిక సహాయం ప్రకటించారు. ఇందులో భాగంగా ఎరుబోతు రమణారావు 10 లక్షలు రూపాయలను కల్యాణ మండపం నిర్మాణం కొరకు తన వంతు సహకారం ప్రకటించగా ఈయనతో పాటు కంటుభుక్త రామానాయుడు రూ.2 లక్షలు, మద్దిల శ్రీనివాసరావు రూ.1 లక్ష, బొడ్డు అప్పలనాయుడు రూ.1 లక్ష, తమ్మిన గణేష్ రూ.1,01,116, నామాల కాంతారావు రూ.1 లక్షతో పాటు వధూవరుల గదుల నిర్మాణ బాధ్యత, అప్పరుబోతు రాము రూ.1 లక్ష, మునికృష్ణ రూ.1 లక్ష, బెవర ఆది రూ.1 లక్ష, హనుమంతు త్రినాథ్ రూ.1 లక్ష, బెవర శంకరరావు (కంకిపాడు) రూ.1 లక్ష, బెవర రాము రూ.60 వేలు, మొకర ఆదిబాబు (నాగవంశం డైరెక్టర్) రూ.50 వేలు ఆర్థిక సహాయం ప్రకటించారు.అదేవిధంగా నిర్మాణ సామగ్రి రూపంలో కాళ్ల రమణ (భరత్) 350 సిమెంట్ బస్తాలు, బోని రమణ 200 సిమెంట్ బస్తాలు, కాళ్ల సత్యం, కాళ్ల ఆదిబాబు, మొకర శ్రీనివాసరావు, పందిరి రాము, బుగత శ్రీరాములు, మొకర సోమినాయుడు, నల్లి రామరాజు, వెంపటాపు దుర్గాప్రసాద్ తలా 100 సిమెంట్ బస్తాలు, మద్దిల శివ, బెవర ఆనంద్, గాడు గణేష్ (భవానిపురం), బెవర గౌరీనాయుడు, తాలాడ చిన్న సూర్యనారాయణ, అవనాపు విష్ణు, తాలాడ కృష్ణ, కాళ్ల ఈశ్వరరావు, దాసరి సన్యాసిరావు కుమారుడు తలా 50 సిమెంట్ బస్తాలను అందజేస్తామని చెప్పారు. అలాగే బెవర చంద్రరావు రెండు టన్నుల ఇనుమును విరాళంగా ప్రకటించారు.ఈ సందర్భంగా సభలో పాల్గొన్న నాగవంశీయులు కళ్యాణ మండప నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా పూర్తి చేసి, నాగవంశీయులందరికీ ఉపయోగపడే శాశ్వత ఆస్తిగా తీర్చిదిద్దేందుకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో సభలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ ఇదేవిధంగా నాగవంశం సామాజిక వర్గ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. ప్రతీ ఒక్క ప్రాంతంలో నాగవంశీయులకు ఉపయోగపడేలా ఒక కళ్యాణ మండపం నిర్మించడమే తన లక్ష్యమని ,అదే దిశగా ప్రతీ ప్రాంతంలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో స్తానిక నేతలతో కలిసి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

# కూనవరంలో వితంతువుకు స్పాట్ పెన్షన్ అందజేత





**ఒక నెలలోనే పెన్షన్ మంజూరు చేసిన కూటమి ప్రభుత్వానికి లబ్ధిదారుల కృతజ్ఞతలు**

**కూనవరం, జూన్ 01 (ప్రజాజ్యోతి):** రంపచోడవరం నియోజకవర్గంలోని కూనవరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను వేగంగా అందించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా భర్త మరణించిన అనంతరం వితంతు పెన్షన్కు అర్హత పొందిన సూరం బయమ్మ, కొపెల్లి రమణమ్మలకు స్పౌజ్ (వితంతు) పెన్షన్ను వారి నివాసానికి వెళ్లి అందజేశారు.కూనవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి, సోమక సత్యనారాయణ, శ్రీను, గడ్డం నవీన్తో పాటు సచివాలయ సిబ్బంది స్వయంగా పెన్షన్ను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, భర్త మరణించిన కొద్ది కాలంలోనే ప్రభుత్వం తమకు పెన్షన్ మంజూరు చేసి అందించడం ఆనందంగా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక నెలలోనే పెన్షన్ అందేలా చర్యలు తీసుకున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరడం సంతోషకరమని పేర్కొన్నారు.

# విజయవాడలో నాగవంశ కళ్యాణ మండపానికి వేగవంతం అవుతున్న పనులు

**- ఇంజనీర్లతో కలిసి కొలతలు పరిశీలిస్తున్న రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు**

**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** నాగవంశం సామాజిక వర్గ సంక్షేమం ,అభివృద్ధికి దోహదపడేలా విజయవాడ లో ఏ.వి.ఎస్ రోడ్డు డాక్టర్స్ కాలనీలో నాగవంశీయుల కోసం కళ్యాణ మండపం నిర్మాణానికి సుమారు 476 గజాల విస్తీర్ణంలో నిర్మించనున్న నాగవంశం కళ్యాణ మండపం నిర్మాణ పనుల నిమిత్తం ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీర్లతో కలిసి నిర్మాణ స్థలంలో కొలతలను పరిశీలించి ,నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ కళ్యాణ మండపం నిర్మాణం ద్వారా నాగవంశం సామాజిక వర్గ ప్రజలకు వివాహాలు ,సామాజిక ,సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు శాశ్వత వేదిక అందుబాటులోకి వస్తుందన్నారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నాగవంశం సామాజిక వర్గ అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే విజయవాడ లో నాగవంశం కళ్యాణ మండపం నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా అన్ని సౌకర్యాలతో దీనిని నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. వీటితోపాటు ప్రతీ ప్రాంతంలో నాగవంశ కళ్యాణ మండపం నిర్మాణానికి ముమ్మరంగా ఆయా స్థానిక నేతలతో సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బెవర రాము , ప్రధాన కార్యదర్శి తమ్మిన గణేష్ కోశాధికారి కాళ్ళ సత్యం , నాగవంశం వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ మొకర ఆదిబాబు , కాళ్ళ రమణ (భరత్) , తాలాడ సూర్యనారాయణ పాల్గొన్నారు.





# పేదప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత




**- ప్రతీ నెల ఒకటవ తేదీ నాటికే లబ్ధిదారుల ఇంటివద్దకే ఎన్టీఆర్ భరోసా ఫించన్**

**- ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతీ లబ్ధిదారుడికి చేరవేయడమే లక్ష్యం**

**- ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు**

**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు ,వితంతువులు ,వికలాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. విజయవాడ నగరంలోని న్యూ. ఆర్.ఆర్ పేట 57 వ డివిజన్ లో సంబంధిత సచివాలయం సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు సామాజిక భద్రతా పింఛన్లను పంపిణీ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన స్పౌజ్ కేటగిరి పరిధిలోని వితంతు పింఛన్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతీ ఏడాది 250 రూపాయలు పెంచుకుంటూ పింఛందారులను మోసం చేసిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే పెంచిన పింఛన్లను ఒక్కసారిగా అందజేసిందన్నారు. ప్రతీ నెల ఒకటవ తేదీ నాటికి లబ్ధిదా రులకు ఇంటి వద్దకే అందించడం జరుగుతుందన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. ప్రజా సంక్షేమానికి ,గ్రామాల అభివృద్ధికి ఆయన ఎల్లవేళలా కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కబీర్ , దేవర సత్యన్నారాయణ , మచ్చా ఇమాన్యువల్ , ఈగల సూరి ,శృతి , సరోజినీ , రేణుక , ఈశ్వరి , లీలా,కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నితి కి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి....!!





**వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శాసనసభ్యులు...!!**

**జి.కొండూరు :(జూన్ 01,,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** జి.కొండూరు మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో సోమవారం ఉదయమే మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ స్థానికుల నాయకులతో అలాగే సహకార సొసైటీ చైర్మన్ ఏమని మురళీకృష్ణతో కలిసి వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు ఇంటింటికి వెళ్లి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పింఛన్లు పంపిణీ చేశారు. ఆత్కూరు లో ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఒక పండగ వాతావరణంలా సాగింది.స్వయంగా ఎమ్మెల్యే తన ఇంటికి వచ్చి పెన్షన్లు అందచేస్తునడంతో పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... పేదల అభివృద్ధికి,పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్లు గత పాలకుల కంటే ఈ కూటమి ప్రభుత్వంలో అదనంగా పెంచి పెన్షన్లు ఇస్తున్నారని వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఈ 23 నెలల్లో 417.36 కోట్ల రూపాయలను పెన్షన్లకు పంపిణీ చేసిందన్నారు. అలాగే మైలవరం నియోజకవర్గం లో ఈ జూన్ మాసానికి సంబంధించి 42. 979 మందికి గాను రూపాయలు 18.85.94,000 అందచేసినట్లు ఆయన తెలిపారు.మైలవరం నియోజవర్గంలో ప్రతినెల 42 వేల మందికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నారన్నారు.హర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చూస్తామన్నారు. త్వరలోనే కొత్త పెన్షన్ల పంపిణీ చేస్తామన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెన్షన్ మొత్తాన్ని 4 వేల నుండి 15 వేలకు పెంచామన్నారు. పెన్షన్ పంపిణీ సందర్భంగా శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వెంట జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ)తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంకేం ఇందిరా ప్రియదర్శిని,తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, మండల పార్టీ కార్యదర్శి లంక నాగేశ్వరరావు( నాని),



మైలవరంనియోజకవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్, చెవుటూరు సహకార సొసైటీ చైర్మన్ ఏమని మురళీకృష్ణ, వెలుతురు టిడిపి యువనేత పశ్చిమగోల బాలకృష్ణ వెల్లటూరు సహకార సొసైటీ చైర్మన్ సుధాకర్ అలాగే పలువురు టిడిపి నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# YSRCP దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ గారికి నూతనంగా ఏర్పడిన జిల్లాలలో దివ్యాంగుల సంక్షేమ శాఖ (AD)




**వయోవృద్ధుల,హిజ్రాల కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది**

**జూన్ 01. నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఈ సందర్భంగా కలెక్టర్ గారు స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా YSRCP దివ్యాంగుల విభాగం నెల్లూరు జిల్లా అధ్యక్షులు చెల్లా మోహన్ గారు మాట్లాడుతూ 21 రకాల వైకల్యాలు గల వ్యక్తులు, వయోవృద్ధులు,హిజ్రాలు దివ్యాంగుల కార్యాలయంలోని సమాచారం తెలియక తమ హక్కులు, అవకాశాలను చేజార్చుకుంటూ నిరాశ నిస్పృహలతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగుల విభాగంనెల్లూరు నగర అధ్యక్షులు PWD సుభాన్ భాష గారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, హిజ్రాలు వ్యక్తిగత సమస్యలను స్వయంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తమ గోడును వెల్లబుచ్చుకుంటే కొంత ఉపశమనంగా ఉంటుందని, రూరల్ నియోజకవర్గం అధ్యక్షులు పెంచల్ రెడ్డి గారు మాట్లాడుతూ వివిధ రకాల ఉపకరణాలు పొందాలంటే తీవ్ర వైకల్యం వల్ల,వయోవృద్దులు వయస్సు రీత్యా ఆరోగ్యం సహకరించక ఆర్థిక ఇబ్బందుల వలన పొందలేక నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. YSRCP దివ్యాంగుల విభాగం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల నాగేంద్ర గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 2 సం,, పూర్తి అయినా కూడా దివ్యాంగుల సమాజాన్ని గాలికి వదిలేసి విద్య, వైద్యం,ఉపాధి,రక్షణ, 2016 దివ్యాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని, బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ, మెగా ఊజ ఉద్యోగాల భర్తీలలో దివ్యాంగులకు మొండి చేయి చూపించి అన్ని రకాల సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తూ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం.మీ అసమర్థత పాలనకు నిలువెత్తు నిదర్శనంగా భావిస్తూ లోకేష్ గారు చెప్పే జాబ్ క్యాలెండర్ లో దివ్యాంగుల ఉద్యోగాల వాటాను స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తూ, దివ్యాంగుల సమాజం మీద చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్యులు గౌ,, శ్రీ,,డోలా బాల వీరాంజనేయ స్వామి గారు తక్షణమే స్పందించి దివ్యాంగుల సంక్షేమం మీద సమీక్ష సమావేశం నిర్వహించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన బడ్జెట్లలో దివ్యాంగులకు కేటాయించిన బడ్జెట్ వాటా ఎంతో స్పష్టం చేయాలని కోరుతూ సమస్యల పరిష్కారానికై చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తూ, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ G.నారాయణస్వామి గారు మీరు తమ విధిగా భావించి అన్ని జిల్లాలలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాలను ఫ్రెండ్లీ టాయిలెట్స్, ర్యాంపులు, PWD వెబ్ సైట్ ను, టోల్ ఫ్రీ నెంబర్ ను అనుకూల మౌలిక వసతులతో జిల్లాల వారీగా దివ్యాంగుల కార్యాలయంలో సిబ్బంది కొరత లేకుండా ఏర్పాటు చేయుటకు విధిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లేనిపక్షంలో YSRCP దివ్యాంగుల విభాగం రాష్ట్ర వ్యాప్తంగా మా పార్టీ అధ్యక్షులు YS జగన్మోహన్ రెడ్డి గారి అనుమతితో మరో దివ్యాంగుల ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం అధ్యక్షులు SK షబ్బీర్, రామకృష్ణ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అటెండర్ చేతివాటం తాసిల్దార్ కార్యాలయంలో సిమెంట్ బస్తాలు చోరీలి



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**గొల్లప్రోలు తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక అటెండర్ తన చేతివాటం ప్రదర్శిస్తూ సిమెంట్ బస్తాలు కాజేస్తున్నాడు. గొల్లప్రోలు తహసిల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయం అభివృద్ధి పనులకు 7లక్షల రూపాయలు మంజూరు చేశారు.ఈ నిధులను వినియోగించి కార్యాలయం అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నాడు. అయితే కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న భూసల సత్యనారాయణ కార్యాలయంలో పనులు నిమిత్తం ఉంచిన సిమెంట్ బస్తాలపై కన్నేశాడు. సిమెంట్ బస్తాలను ఎలాగైనా కాజేయాలని. నిర్ణయించుకున్న సత్యనారాయణ ఇంటికెళ్లే సమయంలో ఎవరూ లేరని నిర్ధారించుకున్న అనంతరం ప్రతిరోజు సిమెంట్ బస్తాలను ఒక్కటి ఒక్కటిగా తన బండి పై తీసుకొని దొంగలించుకుని పోతున్నాడు. యధా ప్రకారం సోమవారం సాయంత్రం కార్యాలయంలో ఎవరూ లేరని నిర్ధారించుకున్న సత్యనారాయణ సిమెంట్ బస్తాను తన బండి పై వేసుకొని దొంగలించుకుని పోతుండగా స్థానికుల కంటపడ్డాడు. దీంతో అక్కడికి చేరుకున్న స్థానికులు ఇదేం పనిని ప్రశ్నించగా తహసిల్దార్ కు చెప్పే పట్టుకుని వెళుతున్నానని సిమెంట్ బస్తాలతో అక్కడనుండి జారుకున్నాడు.

# షిరిడి సాయిబాబా వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న తూర్పు కాపు నేత మక్కా సాయిబాబు నాయుడు



**జి సిగడాం, ప్రజాజ్యోతి న్యూస్:** జి సిగడాం మండలం పెంట గ్రామంలో వెలసియున్న శిరిడి సాయిబాబా 13వ వార్షికోత్సవ వేడుకల్లో తూర్పు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయిబాబా నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం షిరిడీ సాయి బాబా కు సాయిబాబు నాయుడు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు.అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పున్నా అక్కల నాయుడు , వల్లూరు వరహాలు నాయుడు ,మక్కా రామకృష్ణ నాయుడు ,ఎందవ సిమ్మన్న నాయుడు ,బివి రమణ ,డోల కిరణ్ కుమార్ , మక్కా పెద్ద అప్పలనాయుడు ,సింహాద్రి శంకర్ ,సింహాద్రి సూర్యనారాయణ ,పి.హెచ్.సి డాక్టర్ బి యశ్వంత్ ,మక్కా అంజి ,మక్కా రామినాయుడు ,ఖండా పు చిన్న ,మక్కా సూరి బాబు , మక్కా కృష్ణారావు ,మహిళలు , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పింఛన్లుపంపిణీ చేసిన అరకుపార్లమెంట్ అధికార ప్రతినిధి పాంగి రాధిక.



**అనంతగిరి మండలం. జూన్ 1. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతా రామరాజు జిల్లా.అనంతగిరి మండలం.అనంతగిరి ఎమ్మార్వో కార్యాలయం వీధి పింఛన్ దారులకు సోమవారం నాడు తెలుగుదేశం పార్టీఅరుకు పార్లమెంట్ అధికార ప్రతినిధి పాంగిరాధిక సామాజిక ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో పలువురుసిబ్బంది. డి. ఎ డ కుసుమపాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం



**దువ్వూరు,జూన్01( ప్రజా జ్యోతి)** మండల పరిధిలో కృష్ణంపల్లె గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకుడు బొంపెం మాచయ్య మాదిగ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుకుంటే మాదిగ పిల్లలు బాగుపడుతారని.మధ్యలో చదువు ఆపి కూలి పనులకు వెళ్తున్న వారిని గుర్తించి, వారితో చదువు యొక్క విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తి ఓబులేసు మాదిగ,గారెల రవి మాదిగ పాల్గొన్నారు.

# చాగలమర్రిలో ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ





**చాగలమర్రి , జూన్ 01(ప్రజాజ్యోతి న్యూస్) ;** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాన్ని ప్రకారం ఆళ్ళగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచన మేరకు చాగలమర్రి పట్టణం నందు టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ భాష , 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. జెట్టి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక పింఛను తీసుకుంటున్న వారికి ప్రభుత్వంచే ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ పంపిణీ జరుగుతుంది. జూన్ 1వ తేది సోమవారం గ్రామవార్డు సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు వెళ్లి నేరుగా పింఛన్ సొమ్మును అందించారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రి పట్టణ అధ్యక్షుడు అలాంసా గారి మౌలాలి , అలాంసా గారి హనీఫ్ , గాంధి , రమణ , తదితరులు పాల్గొన్నారు.

# 4 వ వార్డులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుంతకల్లు జూన్ 1 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి సోమవారం గుంతకల్లు పట్టణం నాల్గవ వార్డు అంబేద్కర్ నగర్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి నాలుగో వార్డ్ లో ఇంటింటికి తిరిగి అవతాతల కు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ డబ్బులు స్వయంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ అవ్వ తాతల కు ఇంటి పెద్ద కొడుకు గా ఉండి వారికి సహాయపడాలనే ఉద్దేశంతోనే 3000 ఉన్న పెన్షన్ 4000కు పెంచి వారికి పెంచి అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉంటున్నారు అని తెలిపారు. అలాగే వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ మరియు మంచానికి పరిమితమైన వారికి 15 వేల రూపాయలు ఇస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా 4000 రూపాయ లు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రము కేవలం మన ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని దేశం లో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వలేదని అది కేవలం మన ఎన్డీఏ కూటమి పాలనలో మాత్రమే సాధ్య మైందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు... అనంతరం నాలుగో వార్డ్ టిడిపి ఇన్చార్జ్ రవి కుమార్ తండ్రి ఆదివారం రోజున పదవీ విరమణ చేసిన సందర్భంగా అనివార్య కారణాలవల్ల హాజరు కాలేకపోయిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు నారాయణ స్వామి సోమవారం రవి కుమార్ ఇంటికి వెళ్లి వారి తండ్రి కి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో 4 వ వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా లు, గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపు--రోడ్డు భద్రతపై కలెక్టర్ ఆచరణాత్మక సందేశం

**హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనంపై పింఛన్ పంపిణీ కార్యక్రమానికి హాజరు**







**బాపట్ల జూన్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజాసేవలో నిమగ్నమై ఉంటూనే రోడ్డు భద్రత, ఇంధన పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆదర్శంగా నిలిచారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఇంధన పొదుపు పిలుపును ఆచరణలో చూపిస్తూ సోమవారం ఉదయం కలెక్టర్ బంగ్లా నుంచి హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనంపై బయలుదేరి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాపట్ల మున్సిపాలిటీ 33వ వార్డు చెంగలరాయుల తోట ప్రాంతంలో నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపుడా చైర్మన్ ఎస్. రాజశేఖర్ బాబుతో కలిసి కలెక్టర్ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి సంక్షేమ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జనగణన (సెన్సస్) నమోదు వివరాలపై ఆరా తీస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సమర్థవంతంగా అందుతున్నాయా అనే అంశాన్ని పరిశీలించారు. ఇంధన పొదుపు ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్న కలెక్టర్, సాధ్యమైనంత వరకు ప్రజలు ఇంధన వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. అధికారులే రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలనే సందేశాన్ని కలెక్టర్ తన చర్యల ద్వారా చాటిచెప్పారని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సలీమా, డీఆర్డీఏ పీడీ సింగయ్య, మున్సిపల్ డీఈ కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు మందపాటి ఆంధ్రేయ, సీనియర్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాసరావు, న్యాయవాది బీమా లీలాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నెరనికి సబ్‌స్టేషన్‌లో కరెంట్ వైర్ల చోరీ.. ఐదుగురు దొంగల అరెస్ట్...!

**రూ.1.05 లక్షల విలువైన వైర్లు, ఆటో స్వాధీనం చేసుకున్న పోలీసులులి**




**హోళగుంద, జూన్ 01, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని నెరనికి గ్రామ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వైర్ల దొంగతనానికి పాల్పడిన ఐదుగురు దొంగలను పట్టుకున్నట్లు ఎస్సై దిలీప్ కుమార్ గురజాల తెలిపారు. వారి వద్ద నుండి లక్షకు పైగా విలువైన వైర్లతో పాటు, నేరానికి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) దిలీప్ కుమార్ గురజాల తెలిపిన వివరాల మేరకు మే 30వ తేదీ అర్ధరాత్రి సమయంలో నెరనికి గ్రామ సమీపంలో ఉన్న ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ పరిధిలో సుమారు 1,500 మీటర్ల కరెంట్ వైర్లను కొందరు గుర్తుతెలియని దుండగులు దొంగిలించారు. వీటి మార్కెట్ విలువ సుమారు రూ. 1,05,000/– ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. విద్యుత్ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు హోళగుంద పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సోమవారం మధ్యాహ్నం నెరనికి గ్రామ శివారులో దొంగలు సంచరిస్తున్నట్లు పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వెంటనే నిందితులను అదుపులోకి తీసుకున్నామని,ముద్దాయిలను విచారించగా వారు నేరాన్ని అంగీకరించినట్లు ఎస్సై తెలిపారు.వారి వద్ద నుండి దొంగిలించబడిన రూ. 1,05,000/– విలువైన 1500 మీటర్ల కరెంట్ వైర్లను, చోరీకి ఉపయోగించిన ఆటోను స్వాధీనం (సీజ్) చేసుకున్నామని,నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చాగలమర్రిలో ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ.......



**చాగలమర్రి , జూన్ 01(ప్రజాజ్యోతి న్యూస్) ;** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాన్ని ప్రకారం ఆళ్ళగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచన మేరకు చాగలమర్రి పట్టణం నందు టిడిపి యువనాయకుడు జెట్టి కుమార్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. జెట్టి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక పింఛను తీసుకుంటున్న వారికి ప్రభుత్వంచే ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ పంపిణీ జరుగుతుంది. జూన్ 1వ తేది సోమవారం గ్రామవార్డు సచివాలయ సిబ్బంది కె . జియ లబ్ధిదారులకు వెళ్లి నేరుగా పింఛన్ సొమ్మును అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కె. జియ , తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3న కుళ్లూరు గ్రామంలో పల్లెవీక్షణం

**అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించనున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**




**నెల్లూరు, జూన్ 1:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేపట్టిన "పల్లెవీక్షణం" కార్యక్రమం జూన్ 3వ తేదీన కలువాయి మండలంలోని కుళ్లూరు గ్రామ పంచాయతీలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును కలెక్టర్ పరిశీలించనున్నారు. గ్రామ పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాలు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయనున్నారు. అలాగే గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్య కేంద్రం, రైతు సేవా కేంద్రం తదితర ప్రభుత్వ సంస్థలను సందర్శించి అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించనున్నారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాల పురోగతిని పరిశీలించి అవసరమైన సూచనలు చేయనున్నారు. పల్లెవీక్షణం కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలతో కలెక్టర్ నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు.

## అనారోగ్యంతో పి. ఎ .సి.ఎస్ డైరెక్టర్ కింజరాపు వెంకటరమణ మృతి

**– ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే కూన రవికుమార్,పి. ఎ .సి.ఎస్ చైర్మెన్ వందాన మురళీ,మండల తెలుగుదేశం నాయకులు**



**పొందూరు , జ్యోతి న్యూస్ :** పొందూరు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ,ప్రాధమిక వ్యవసాయ సహకార సొసైటీ డైరెక్టర్ ,మాజీ సర్పంచ్ కింజరాపు వెంకటరమణ అనారోగ్య కారణాలతో శ్రీకాకుళం లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. గత కొద్ది నెలలుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రమణ ఆదివారం తీవ్ర అనారో గ్యానికి గురి కావడంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం తుది శ్వాస విడిచారు. గతంలో బాణం గ్రామానికి సర్పంచ్ గా ,టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా పనిచేశారు. ఈయన మృతి పట్ల ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్, పి. ఎ.సి.ఎస్ మాజీ అద్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ,పి. ఏ.సి.ఎస్ చైర్మన్ వందాన మురళీ , టిడిపి మండల అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మి ,జిల్లా టి. ఎన్.టి.యు.సి అద్యక్షులు గాడు నారాయణ రావు,జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, ఏ.ఏం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,పి. ఏ.సి.ఎస్ సి.ఈ. ఓ వై పాపినాయుడు ,డైరెక్టర్ దుంపల సత్యం , పి. ఏ.సి.ఎస్ సిబ్బంది ,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కింజరాపు వెంకటరమణ పార్టీ అభివృద్ధికి ,గ్రామ ప్రగతికి విశేషంగా కృషి చేశారన్నారు. ప్రజలతో మమేకమై సేవా భావంతో పనిచేసిన ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

# వైసీపీ కుట్ర రాజకీయం బట్టబయలైంది

– ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు ప్రతినిధి జూన్ 01(ప్రజాజ్యోతి):** నంద్యాలలో వైఎస్సార్ విగ్రహం ధ్వంసం ఘటనతో వైసీపీ కుట్ర పూరిత రాజకీయం మరోసారి బట్టబయలైందని ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం అయన ప్రెస్ నోట్ విడుదల చేశారు అసలు నిజాలు బయటకు రాకముందే, కేవలం రాజకీయ లబ్ధి కోసం ఈ ఘటనను తెలుగుదేశం పార్టీపై నెట్టేసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వైసీపీ నేతలు ప్రయత్నించారని ఆయన విమర్శించారు.సిసిటివి (సీసీటీవీ ) ఫుటేజీ మరియు పోలీసుల ప్రాథమిక విచారణలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి స్వయంగా వైసీపీ కార్యకర్త అని స్పష్టంగా తేలిందని ఆయన గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినప్పటికీ, కూటమి ప్రభుత్వం మరియు టిడిపిపై బురదజల్లడానికి, సమాజంలో అశాంతి సృష్టించడానికి వైసీపీ నేతలు తప్పుడు ప్రచారానికి ఒడిగట్టారని ఆరోపించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా సానుభూతి పొందాలనే చౌకబారు డ్రామాలకు వైసీపీ తెరలేపిందని ధ్వజమెత్తారు. "ప్రజల ముందు పదే పదే బట్టబయలవుతున్నా, వైసీపీ ఇంకా కుట్ర రాజకీయాలను, అసత్య ప్రచారాలను వీడకపోవడం సిగ్గుచేటు" అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైసీపీ చేస్తున్న ఈ మోసపూరిత రాజకీయాలను నిశితంగా గమనిస్తున్నారని, ఇలాంటి రాజకీయ ప్రేరేపిత ఆరోపణలను ఇకపై ఎవరూ నమ్మరని జయనాగేశ్వర రెడ్డి స్పష్టం చేశారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎవరూ సోషల్ మీడియాలో వచ్చే ఇలాంటి తప్పుడు ప్రచారాలకు, రెచ్చగొట్టే చర్యలకు లోనుకాకుండా ప్రశాంతతను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# పేద విద్యార్థులకు ఎక్స్ లెన్స్ సెంటర్లను దూరం చెయ్యొద్దు

ఏఐఎస్ఎ జిల్లాకార్యదర్శి అనిల్ కుమార్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బిసి విద్యార్థులకు జేఈఈ, నీట్, ఐఐటి, వంటి రాష్ట్రస్థాయి పరీక్షలకు దీటుగా తీర్చిదిద్దాలనే సదాశయంతో ఏర్పాటు చేసి తలపెట్టిన ఎక్సెన్స్ సెంటర్ల ఏర్పాటు ఆహ్వానించ తగిందని అయితే సదరు సెంటర్లను టెండర్ పద్ధతిలో ప్రైవేటు యాజమాన్యాలకు అప్పగించడం సందేహాలకు తావు ఇస్తుందని అఖిల భారత విద్యార్థి సంఘం కడప జిల్లా కార్యదర్శి బి అనిల్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఎక్సలెన్స్ సెంటర్ల నిర్వహణ శాశ్వత ప్రాతిపదికన కొనసాగించేందుకు ఈ సెంటర్లను ప్రభుత్వం నేరుగా నిర్వహించడం సరైన పద్ధతి అన్నారు విద్యా బోధన ప్రమాణాలను పెంచే క్రమంలో పరిమిత ప్రైవేటు చొక్యాన్ని తీసుకోవడం తప్పు లేకపోయినా ఏకంగా టెండర్ ప్రాతిపదికన ప్రైవేటు యాజమాన్యాలకు విద్యార్థులను అప్పజెప్పి విద్యను ప్రైవేటీకరించేందుకు దొడ్డి దారిన పావులు కదుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అందని ద్రాక్షాల జాతీయస్థాయి పోటీ పరీక్షల శిక్షణ స్థానికంగా ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే శాశ్వత ప్రాతిపదికన కొనసాగే విధంగా అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిలో నిపుణులైన బోధకులచే ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టాలని వారు తెలిపారు.

# ముదిగేడు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,



**సంజామల, :జూన్,:=01,( ప్రజాజ్యోతి** నేడు బనగానపల్లె నియోజవర్గం సంజామల మండలం ముదిగేడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. నేటి ఉదయం ముదిగేడు గ్రామంలో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి, వారి యోగ – క్షేమాలు అడిగి తెలుసుకుని.. ఇంటి వద్దే అవ్వాతాతలకు పింఛన్లు అందజేసిన మంత్రి. పింఛన్ల పంపిణీ సందర్భంగా స్థానికంగా ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పనితీరు వంటి అంశాలపై నేరుగా ప్రజల అభిప్రాయాలను అడిగి తెసుకున్న మంత్రి, ముదిగేడు గ్రామంలో మొత్తంగా రూ. 30 లక్షల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ముదిగేడు గ్రామంలో రూ. 10 లక్షలతో బస్టాండ్ నుంచి రహదారి ఒ ఇతర వీధుల్లో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డులను ప్రారంభించిన మంత్రి, గ్రామంలో రూ. 20 లక్షలతో ఆర్ బి రోడ్ నుండి నిర్మించిన డ్రైనేజీ తో కూడిన సీసీ రోడ్డును ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఈ సందర్భంగా ముదిగేడు గ్రామానికి విచ్చేసిన మంత్రికి ఘన స్వాగతం పలికిన స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు,

# ఎ పి ఎ ఐ ఎం ఎస్ ద్వారా పారదర్శకంగాఎరువుల పంపిణీ

**ఖరీఫ్ – 2025 పంట నమోదు ఆధారంగానే రైతులకు ఎరువుల సరఫరా**

**మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోక్ దళ్**



**హోళగుంద,జూన్ 01, ప్రజా జ్యోతి న్యూస్ –** రైతులకు సరైన సమయంలో, సరైన పరిమాణంలో పారదర్శకంగా ఎరువులను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం సరికొత్త విధానాన్ని అమలు చేస్తోందని,ఇందులో భాగంగా ఎ పి ఎ ఐ ఎం ఎస్ (ఆన్‌లైన్ పోర్టల్) ద్వారా ఖరీఫ్ సీజన్ 2025 పంట నమోదు ఆధారంగా యూరియా, డి.ఎ.పి. ఎరువులను పంపిణీ చేయనున్నట్లు హోళగుంద మండల వ్యవసాయాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధానంలోని ముఖ్య విశేషాలను ఏ ఓ ఆనంద్ లోక్ దళ్ వివరించారు..

**పంట నమోదు తప్పనిసరి**

ఖరీఫ్ సీజన్ 2025 పంట కాలంలో నమోదు చేసిన పంట వివరాల ఆధారంగానే రైతులకు యూరియా, డి.ఎ.పి ఎరువుల పంపిణీ జరుగుతుంది.

**కౌలు రైతులకు కూడా అవకాశం**

సొంత భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఈ విధానంలో ఎరువులు అందజేస్తారు.

**వెబ్ ల్యాండ్‌లో లేని భూములు**

వెబ్ ల్యాండ్‌లో లేని భూములకు సంబంధించి వ్యవసాయాధికారి లాగిన్ ద్వారా వివరాలు నమోదు చేసి, ఆ భూములకు కూడా ఎరువులు పంపిణీ చేస్తారు. సాగు చేసే ప్రతి వ్యవసాయ భూమికి ఎరువులు అందుతాయి.

**సవరణలకు అవకాశం**

పంట నమోదులో తప్పులు ఉంటే రైతు పేరు, పంట పేరు, విస్తీర్ణం వంటి వివరాలను సవరించుకోవడానికి/చేర్చుకోవడానికి రైతు సేవా కేంద్రం సిబ్బంది వెబ్ లాగిన్‌లో అవకాశం కల్పించారు.

**డీలర్ల మ్యాపింగ్**

ప్రతి ఆర్ ఎస్ కే సిబ్బంది తమ పరిధిలోని మండల ఎరువుల డీలర్లను (ప్రైవేట్/సొసైటీ) ముందస్తుగా మ్యాపింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆర్ ఎస్ కే కి ఎరువుల లైసెన్స్ లేకపోయినా ఈ విధానం వర్తిస్తుంది.

**మూడు ప్రధాన లాగిన్‌ల ద్వారా పర్యవేక్షణ**

ఈ పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేందుకు మూడు రకాల లాగిన్‌లను ఏర్పాటు చేశారు

**ఆర్ ఎస్ కే లాగిన్**

రైతు వివరాలు, పంట వివరాలు, విస్తీర్ణం సవరించడం మరియు మండల ఎరువుల డీలర్స్ మ్యాపింగ్ చేయడం.

**ఎం ఏ ఓ లాగిన్**

వెట్‌ల్యాండ్‌లో లేని భూ వివరాలను అప్‌డేట్ చేయడానికి, నమోదు లేదా సమీక్షించడం.

**రిటైలర్ లాగిన్**

రైతులను ధృవీకరించి ఎరువులు పంపిణీ చేయడం. డీలర్ అందుబాటులో లేని సమయంలో మరొక వ్యక్తిని అంగీకరించడం.

మూడు విడతల్లో ఎరువుల పంపిణీ -- ప్రత్యేక నిబంధనలులి రైతులకు అవసరమైన డోస్ ఎరువులను మూడు విడతల్లో ఇవ్వడం జరుగుతుంది.

20 రోజుల విరామం: ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, రెండో విడత తీసుకోవడానికి మధ్య ఖచ్చితంగా 20 రోజుల విరామ సమయం ఉండాలి.

**ప్రత్యేక మినహాయింపు**

ఒక విడతలో 2 బస్తాలకు అర్హత ఉన్న రైతు, మొదటి బస్తా మాత్రమే తీసుకుని, రెండో బస్తా తీసుకోవడానికి ఈ 20 రోజుల విరామ నియమం వర్తించదు.

"సరైన రైతుకు -- సరైన సమయంలో -- సరైన పరిమాణంలో ఎరువులు అందించడమే ఎ పి ఎ ఐ ఎం ఎస్ లక్ష్యమని,వ్యవసాయ సహాయకులు, వ్యవసాయాధికారులు, ఆర్ ఎస్ కే సిబ్బంది, డీలర్లు సమన్వయంతో పనిచేసి, ఎరువుల పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలనీ రైతులందరూ తమ వివరాలను సక్రమంగా ఉండేలా చూసుకోవాలని ఏ ఓ ఆనంద్ లోక్ దళ్ సూచించారు

# భీమవరం సమ్మర్ క్రికెట్ టోర్నీ విజేతగా నెల్లిపాక 'తారక్' జట్టు

**ఫైనల్‌లో అద్భుత ప్రదర్శనతో ట్రోఫీ కైవసం**

**విజేతలకు రూ.20 వేల నగదు బహుమతి, మెమొంటో ప్రదానం**

**26 జట్ల మధ్య హోరాహోరీ పోటీలు.. క్రీడాభిమానుల సందడి**



**ఎటపాక, జూన్ 01 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలోని భీమవరం గ్రామంలో గత ఎనిమిది రోజులుగా ఉత్సాహభరితంగా నిర్వహించిన సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారంతో విజయవంతంగా ముగిసింది. వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 26 జట్లు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో నెల్లిపాకకు చెందిన 'తారక్' జట్టు ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించి ఘన విజయం సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ఫైనల్ వరకు చేరిన ప్రత్యర్థి జట్టు కూడా గట్టి పోటీ ఇవ్వడంతో మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. మ్యాచ్ అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో విజేత జట్టుకు టోర్నమెంట్ నిర్వాహకులు రూ.20 వేలు నగదు బహుమతితో పాటు ట్రోఫీ, మెమొంటో అందజేశారు. కార్యక్రమానికి భీమవరం గ్రామ యువకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహక కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొంటూ, టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# వైసీపీ ధర్నాలు కేవలం రాజకీయ నిరుద్యోగంతో చేస్తున్న డ్రామాలు : మంత్రి ఎన్ఎండి ఫరూక్‌లి




**నంద్యాల:జూన్ =01 ప్రజాజ్యోతి** ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులను నట్టేట ముంచి, ఇప్పుడు బురదజల్లడం సిగ్గుచేటులి. మెరిట్ లిస్ట్‌లు పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయి.. కుట్రలు ఆపకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు. నంద్యాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నాయకులు చేపట్టిన ధర్నా పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనదని, కేవలం ఉనికి కోసమే వారు డ్రామాలు ఆడుతున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో నిరుద్యోగులను నట్టేట ముంచిన వైసీపీ నాయకులకు, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై బురదజల్లే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఐదేళ్లలో ఒక్క మెగా డీఎస్సీ కూడా ఇవ్వకుండా, ఏటా 'జాబ్ క్యాలెండర్' పేరుతో నిరుద్యోగులను ఘోరంగా మోసం చేసిన చరిత్ర వైసీపీదనిన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపడుతుంటే ఓర్వలేకనే వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. నియామకాలకు సంబంధించిన మెరిట్ లిస్ట్‌లు అన్నీ పబ్లిక్ డొమైన్‌లో స్పష్టంగా అందుబాటులో ఉన్నప్పుడు, ఇంకా ఈ అనవసర రాద్ధాంతం ఎందుకని ఆయన ప్రశ్నించారు. నిత్యం కోర్టుల చుట్టూ, కేసుల చుట్టూ తిరిగే వైసీపీ నేతలు సిబిఐ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల గురించి మాట్లాడే ముందు, తమ పార్టీ నేతలపై ఉన్న అవినీతి కేసుల సంగతి ఏంటో చూసుకోవాలని హితవు పలికారు. నంద్యాల యువత చాలా చైతన్యవంతమైనదని . వైసీపీ ఆడుతున్న రాజకీయ డ్రామాలను ఇక్కడి యువత గమనిస్తున్నారన్నారు . రాజకీయ నిరుద్యోగం తట్టుకోలేక చేస్తున్న ఈ గొడవలను ఇప్పటికైనా ఆపకపోతే, రాబోయే రోజుల్లో ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారని మంత్రి ఫరూక్ అన్నారు .

# తిరగబడ్డ సీన్.. షాక్‌లో కూటమి నేతలులి జమ్మలయ్య అసలు రంగు బయటపెట్టిన వైసీపీ!

**టీడీపీ ముఖ్య నేతలతో జమ్మలయ్య ఉన్న ఫొటోలు లీక్.**

**ప్రెస్ మీట్ సాక్షిగా కూటమి గుట్టు రట్టు.**




**నంద్యాల:జూన్ =01 ప్రజాజ్యోతి** నంద్యాలలో వైయస్సార్ విగ్రహం ధ్వంసం వెనుక కూటమి నాయకుల హస్తం స్పష్టంగా కనిపిస్తోందని వైసీపీ శ్రేణులు మండిపడు తున్నాయి. ఈ ఘటనను పక్కదారి పట్టించేందుకు తెలుగుదేశం పార్టీ నేతలు మైండ్ గేమ్ స్టార్ట్ చేశారనే విమర్శలు వ్యక్తమవు తున్నాయి. నిందితుడిగా ప్రచారంలో ఉన్న జమ్మలయ్య అనే వ్యక్తి.. వైసీపీ నాయకులతో ఉన్న పాత ఫొటోలను నిన్న టీడీపీ సోషల్ మీడియా వింగ్ కావాలనే వైరల్ చేసింది. నిజానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడానికి నాయకుల దగ్గరకు వందల మంది వస్తుంటారు. అందులో భాగంగానే జంబులయ్య కూడా గతంలో శుభాకాంక్షలు తెలుపుతూ దిగిన ఫొటోను.. ఇప్పుడు విగ్రహ ధ్వంసానికి ముడిపెట్టి తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని వైసీపీ నేతలు ధ్వజమెత్తుతున్నారు. అయితే టీడీపీ ఆడిన ఈ పొలిటికల్ గేమ్ ఎంతో సేపు నిలవలేదు. నిన్న వైసీపీ నాయకులు మీడియా సమావేశంలో అసలు నిజాలను సాక్ష్యాలతో బట్టబయలు చేశారు. జంబులయ్యకు టీడీపీ, కూటమి నాయకులతో ఉన్న అసలైన సంబంధాలు, వారితో కలిసి తిరిగిన ఫొటోలను చుపిస్తూవున్నారన్నారు

# మంత్రి నిమ్మల ఆదేశం.. బాధితునికి సాయం

**దాతల సాయం మరువలేనిది: ఏఎంసి. వైస్ చైర్మన్ రత్నరాజు**

**మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలతో సహకారం**

**పోడూరు, (ప్రజాజ్యోతి), - జూన్ -01 :** నిరుపేదలకు ఎంత సహకారంగా మంచి మనసున్న దాతల(మారాజుల) సాయం మరువలేనిది అనే పాలకొల్లు ఏఎంసీ వైస్ చైర్మన్, పోడూరు మాజీ ఎంపీపీ దాసరి రత్నరాజు అన్నారు. జూన్ ఒకటో తేదీ పురస్కరించుకుని జిన్నూరు గ్రామానికి చెందిన దివ్యాంగుడు సంకు సుబ్రహ్మణ్యానికి సోమవారం దాతల సాయం అందజేశారు. ఈ సందర్భంగా దాసరి రత్నరాజు మాట్లాడుతూ పూర్తి అంగవైకల్యం కలిగిన దివ్యంగుడు సంకు సుబ్రహ్మణ్యానికి గత వైసిపి ప్రభుత్వం అంతకు ముందు నుండి ప్రభుత్వం అందజేస్తున్న పింఛన్ ద్వారా అందించే సొమ్మును నిలిపివేసింది. దీంతో సుబ్రహ్మణ్యం జీవనం ప్రశ్నార్థకంగా మారింది. స్థానిక నాయకులు, పెద్దల ద్వారా శంకు సుబ్రహ్మణ్యం ఎదుర్కొంటున్న ఇబ్బందిని రాష్ట్ర జలవనురుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన దాతలను ప్రోత్సహించి వైసీపీ ప్రభుత్వం చేసిన పక్షపాత ధోరణి( చెడు)కి దివ్యాంగుడు, ఆయన కుటుంబం ఇబ్బందులకు గురికాకుండా మంత్రి ఆదేశం మంచి పనికి కారణమైంది అన్నారు.గ్రంథాలయం రాష్ట్ర చైర్మన్ కోటేశ్వరరావు నాలుగేండ్ల నుంచి రూ. 3 వేలు, స్థానిక జిన్నూరు సొసైటీ అధ్యక్షుడు, డిసిసిబి మాజీ డైరెక్టర్ దేవళ్ల ప్రసాద్ రూ. 2 వేలు చొప్పున ప్రతి నెల మొత్తం రూ. 5 వేలు శంకు సుబ్రహ్మణ్యం అందిస్తున్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేసిన అన్యాయానికి దివ్యాంగుడు బాధింపబడకుండా ఉండేలా మంత్రి రామానాయుడు ఆదేశం తమకు ఆత్మసంతృప్తిని కలిగిస్తుంది అన్నారు. కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గం పాలవలస తులసిరావు, వేడంగి నీటి సంఘం అధ్యక్షులు కుక్కల సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచులు ఎలకల శ్రీనివాస్, గుబ్బల శ్రీరామ్, టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు జడ్డు సూరి, టిడిపి గ్రామ ఉపాధ్యక్షులు గిరి గోపాలకృష్ణ, టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లూరి ధనంజయ, బూత్ కన్వీనర్ ఆచంట సాయిరాం, ఈ పి సురేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చొప్పల శ్రీనివాస్, మండల బీసీ సెల్ కార్యదర్శి తాడి అన్నాజీ, సాధికార మిత్ర ఎలకల సుజాత తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో... దగా డీఎస్సీపై వైఎస్సార్సీపీ యువతపోరు...కదంతొక్కిన నిరుద్యోగ యువత






**మెగా కాదు.. ఇది 'దగా' డీఎస్సీ..! నిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుతోందంటూ వైఎస్సార్సీపీ నిప్పులు..!!**

**నంద్యాల:జూన్ =01 ప్రజాజ్యోతి** నంద్యాలలో కదంతొక్కిన నిరుద్యోగ యువత..! కలెక్టరేట్‌ను ముట్టడించిన వైఎస్సార్సీపీ శ్రేణులు..!! స్పోర్ట్స్ కోటా, కటాఫ్ మార్కుల్లో భారీ గోల్‌మాల్..! డీఎస్సీ అక్రమాలపై 'సీబీఐ' విచారణ జరపాల్సిందేనని డిమాండ్..!! ట్విట్టర్, ఫేస్‌బుక్‌లు కాదు లోకేశ్.. కావాల్సింది నిరుద్యోగుల భవిష్యత్తు..! విద్యాశాఖ మంత్రిపై వైసీపీ నేతల ధ్వజం..!! ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగుల ఆక్రందనలు మిన్నంటుతున్నాయి..! కష్టపడి, రాత్రింబగళ్లు చదివిన మెరిట్ అభ్యర్థుల జీవితాలు కూటమి ప్రభుత్వ నిర్వాకంతో నట్టేట మునిగాయి. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న 'మెగా డీఎస్సీ' కాస్తా.. అక్రమాలు, అవకతవకలతో 'దగా డీఎస్సీ'గా మారిందంటూ రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత రోడ్లపైకి వచ్చింది. సోమవారం నంద్యాల వేదికగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'యువతపోరు' హోరెత్తింది. నూనెపల్లి సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు నిరుద్యోగులు కదంతొక్కారు. తమకు జరిగిన అన్యాయంపై, డీఎస్సీలో జరిగిన భారీ కుంభకోణంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ఉరుములా గర్జించారు..! కూటమి ప్రభుత్వంలో... దగా..! అవును, నమ్మి ఓట్లేస్తే నిరుద్యోగుల గొంతు కోశారంటూ అభ్యర్థులు కన్నీరుమున్నీరవుతున్నారు. డీఎస్సీ అభ్యర్థుల ఎంపికలో భారీగా అవకతవకలు, అక్రమాలు జరిగాయంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనల సైరన్ మోగించింది. నంద్యాల నూనెపల్లి సర్కిల్ సాక్షిగా నిరుద్యోగ యువత ఆగ్రహం కట్టలు తెంచుకుంది. జిల్లా కలెక్టరేట్ వైపు వేలాదిగా తరలివచ్చిన నిరుద్యోగుల అడుగులు.. కూటమి ప్రభుత్వ గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి. వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, సీఈసీ మెంబర్ పీపీ నాగిరెడ్డి, ఎమ్మెల్సీఇస్సాక్ బాషా, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగులబిజేంద్రనాథ్ రెడ్డి, స్టేట్ యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీ కాటసాని ఓబుల్ రెడ్డి, జిల్లా యువజ విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి నేతృత్వంలో కలెక్టరేట్ దద్దరిల్లిపోయింది. డీఎస్సీ అక్రమాలపై తక్షణమే 'సీబీఐ విచారణ' జరిపించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ..కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై సింహస్వప్నమై గర్జించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు నిరుద్యోగుల బాధలు పట్టడం లేదని, ఆయనకు కేవలం సోషల్ మీడియా, ట్విట్టర్, ఫేస్‌బుక్‌లపై ఉన్న శ్రద్ధ.. యువత భవిష్యత్తుపై లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ట్విట్టర్, ఫేస్‌బుక్‌లు కాదు నిరుద్యోగుల భవిష్యత్తు ముఖ్యం..!" "దమ్ముంటే.. ధైర్యముంటే.. స్పోర్ట్స్ కోటా మెరిట్ లిస్ట్‌ను బహిరంగపరచండని మంత్రి లోకేశ్ ను డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ కోటాలో, ఓపెన్ కేటగిరీ కటాఫ్ మార్కుల వెల్లడిలో దారుణంగా గోల్‌మాల్ చేశారని.. అర్హులైన, రాత్రింబగళ్లు కష్టపడిన మెరిట్ విద్యార్థులను నట్టేట ముంచారని మండిపడ్డారు. పారదర్శకత ఉంటే.. దమ్ముంటే ఆ స్పోర్ట్స్ కేటగిరీ లిస్ట్ ను ఎందుకు దాస్తున్నారని, ఎందుకు బహిర్గతం చేయడం లేదని నిలదీశారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో లక్షలాది సచివాలయ ఉద్యోగాల ప్రక్రియను ఎటువంటి అవినీతి లేకుండా, అత్యంత పారదర్శకంగా నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా నేతలు గుర్తు చేశారు. కానీ నేడు, కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు అన్యాయం జరిగితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, అభ్యర్థుల పక్షాన ఉండి చివరి శ్వాస వరకు పోరాటం చేస్తామని వైసీపీ శ్రేణులు స్పష్టం చేశాయి. మరి ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం కళ్లు తెరుస్తుందా? నిరుద్యోగులకు న్యాయం చేస్తుందా? లేక సోషల్ మీడియా ముసుగులోనే కాలం వెళ్లదీస్తుందా అనేది చూడాలి. కార్యక్రమలో నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, గంగిశెట్టి శ్రీధర్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, జిల్లా యువజ విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ డా. శశికళ రెడ్డి, కల్లూరి రామ లింగా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, జిల్లా కార్యవర్గసభ్యులు,వైసీపీ నంద్యాల జిల్లా లీగల్ సెల్ సభ్యులు, విద్యార్థి విభాగం నాయకులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# శరవేగంగా ప్రధాన రహదారి నిర్మాణ పనులు....!





**హొళగుంద, జూన్ 01 (ప్రజా జ్యోతి న్యూస్):** హొళగుంద మండల ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. మండల కేంద్రం నుండి ఆదోని మరియు ఆలూరు వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. హొళగుంద నుండి ఆదోని-ఆలూరు" జంక్షన్ వరకు అత్యాధునిక సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్డు నిర్మాణ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి.

**తప్పనున్న ప్రయాణ కష్టాలు**

ఈ ప్రధాన రహదారి గుండా నిత్యం వందలాది వాహనాలు, వందల సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. గత కొంతకాలంగా ఈ రోడ్డంతా గుంతలమయంగా మారి, ప్రయాణం నరకప్రాయంగా తయారైంది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా, తరచూ ప్రమాదాలు కూడా జరుగుతుండేవి.

**హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు**

ప్రస్తుతం రోడ్డు పనులు వేగంగా పుంజుకోవడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు పనులు పూర్తయితే అటు ఎల్లార్తి, ఆలూరు.. ఇటు ఆదోని పట్టణాలకు వెళ్లే ప్రయాణికులకు సమయం ఆదాతో పాటు సురక్షితమైన, సుఖవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని స్థానిక ప్రజలు, హొళగుంద మండల వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మరియు కాంట్రాక్టర్లు ఇదే వేగంతో పనులను నాణ్యతతో పూర్తి చేసి, త్వరగతిన అందుబాటులోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# జంబులయ్య భార్య బాలమ్మ కూడా టిడిపి నాయకులతో కలిసి దిగిన ఫోటోలు..




**ఇంకా ప్రజలను మోసం చేయాలనుకుంటున్న కూటమి నాయకులు...**

**నంద్యాల:జూన్ =01 ప్రజాజ్యోతి** వైసీపీ నాయకులు మాట్లాడుతూ టిడిపి నాయకులు చివరికి ఎంతకు దిగజారి పోతున్నారంటే..జంబులయ్య భార్య మెప్మా లో సి ఆర్ పి గా పనిచేస్తుంది. ఆమెతో పోలీస్ స్టేషన్లో పోలీసుల సమక్షంలోనే టిడిపి నాయకులు బెదిరించి వైసిపి పార్టీ అని చెప్పించి వీడియోను సోషల్ మీడియాలో పెట్టడం ఇప్పుడు దుమారం లేపుతుంది.

# ఎమ్మెల్యే పితానిని మర్యాదపూర్వకంగా కలిసిన పేరేపి ఈశ్వర్

**కొమ్ముచిక్కాలలో ఏపీ రాష్ట్ర కుమ్మరి శాలివాహన అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్**



**పోడూరు, (ప్రజా జ్యోతి) - జూన్ -01 :** మాజీమంత్రి, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణను ఏపీ రాష్ట్ర కుమ్మరి శాలివాహన అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ పోడూరు మండలం కొమ్ముచిక్కాల ఆయన స్వగృహంలో నాయకులతో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం సాలువాతో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సత్కరించి శుభాకాంక్షలు తెలిపి కొద్దిసేపు ఆయనతో గడిపారు. ఆయన వెంట జిల్లా డైరెక్టర్ కోడిటి లక్ష్మీ కనకదుర్గ, కృష్ణాజిల్లా డైరెక్టర్ భీమవరపు లక్ష్మి, అంబేద్కర్ కోనసీమ జిల్లా డైరెక్టర్ మాస వరపు విజయకుమారి, పోడూరు నీటి సంఘం అధ్యక్షులు కోడేటి రామకృష్ణ, పెనుమంట్ర మండలం టిడిపి అధ్యక్షుడు వెలగల బులిరామిరెడ్డి, మాది అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాసరావు బాలాజీ రెడ్డి మల్లికార్జునరెడ్డి తోలేటి రాంబాబు, కడలి వెంకటేశ్వరరావు కడలి సుబ్రహ్మణ్యం వైస్ ప్రెసిడెంట్ బొక్క అరుణ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# పదవ తరగతి రీవాల్యుయేషన్ చేపట్టి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి




**బనగానపల్లె :జూన్ =01 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గమునకు సంబంధించి 2025 -2026 విద్యా సంవత్సరమునకు సంబంధించి పదవ తరగతి స్పాట్ వేల్యూషన్ తప్పులతడకగా దిద్ది ఉన్నందున మరల రీవాల్యుయేషన్ చేపట్టి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత విద్యాశాఖ మంత్రి వర్యులు మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ చర్య తీసుకుని బనగానపల్లె నియోజకవర్గం సంబంధించి మరల రీవాల్యుయేషన్ చేపట్టాలని ఏపీ ఎమ్మార్పీఎస్ ఉద్యమాభివందనాలతో వెస్తారించాడు.

# సంక్షేమం, అభివృద్ధిలకు కూటమి ప్రభుత్వానికి అధిక ప్రాధాన్యం : పేరేపి ఈశ్వర్



**పోడూరు, (ప్రజాజ్యోతి), - జూన్ -01 :** సంక్షేమం అభివృద్ధిలకు కూటమి ప్రభుత్వానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని అని, పేదల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఏపీ రాష్ట్ర కుమ్మరి శాలివాహన అభివృద్ధి సంక్షేమ కార్పొ రేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ అన్నారు. పెనుమంట్ర మండలం వనంపల్లిలో కుమ్మరి కులస్తులకు ఏపీ రాష్ట్ర కుమ్మరి శాలివాహన అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్. సోమవారం ఆయన డైరెక్టర్ బృందం నాయకులతో కలిసి పెనుమంట్ర మండలం వనంపల్లిలో రెండు కుటుంబాలకు సంబంధించిన కుమ్మరి కులస్తులకు పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ఆర్థిక సంక్షోభాన్ని కలిగించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ కోడిటి లక్ష్మీ కనకదుర్గ, కృష్ణాజిల్లా డైరెక్టర్ భీమవరపు లక్ష్మి, అంబేద్కర్ కోనసీమ జిల్లా డైరెక్టర్ మాస వరపు విజయకుమారి, పోడూరు నీటి సంఘం అధ్యక్షులు కోడేటి రామకృష్ణ, పెనుమంట్ర మండలం టిడిపి అధ్యక్షుడు వెలగల బులిరామిరెడ్డి, మాది అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాసరావు బాలాజీ రెడ్డి మల్లికార్జునరెడ్డి తోలేటి రాంబాబు, కడలి వెంకటేశ్వరరావు కడలి సుబ్రహ్మణ్యం వైస్ ప్రెసిడెంట్ బొక్క అరుణ తదితరులు పాల్గొన్నారు

# హెల్మెట్ ఉంటేనే ప్యూయల్. బాపట్ల పోలీసుల వినూత్న భద్రతా చర్య

**మీ కోసం ఎదురుచూసే కుటుంబం గుర్తుంచుకోండి. హెల్మెట్ తప్పనిసరి**

**బాపట్ల జూన్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు బాపట్ల జిల్లా పోలీసులు మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం నుంచి నో హెల్మెట్, నో ప్యూయల్" ప్రత్యేక కార్యక్రమాన్ని బాపట్ల టౌన్, బాపట్ల రూరల్, వెదుళ్లపల్లి, కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెట్రోల్ బంకుల వద్ద పోలీసులు అవగాహన కల్పిస్తూ, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరిస్తున్నారు. హెల్మెట్ ధరించడం చట్టబద్ధ బాధ్యత మాత్రమే కాకుండా ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని ప్రజలకు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారిలో అధిక శాతం మంది హెల్మెట్ ధరించని వారేనని తెలిపారు. ఒక చిన్న నిర్లక్ష్యం కుటుంబాలకు జీవితాంతం తీరని విషాదాన్ని మిగులుస్తుందన్నారు. అందుకే ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్‌ను అలవాటుగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన శిరోరక్ష ప్రాణరక్ష అవగాహన కార్యక్రమానికి ప్రజల



నుంచి మంచి స్పందన లభించిందని, మరింత మంది హెల్మెట్ ధారణకు అలవాటు పడేలా ఈ కొత్త కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. జరిమానా భయంతో కాదు. కుటుంబ భద్రత కోసం హెల్మెట్ ధరించాలి అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్‌ను భారంగా కాకుండా ప్రాణరక్షక సాధనంగా భావించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# అంగరంగ వైభవంగా సొసైటీ అధ్యక్షుడు నామా కొండబాబు జన్మదిన వేడుకలు





**తాళ్లపూడి, జూన్1, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామ సొసైటీ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు నామా వెంకట సుబ్బారావు (కొండబాబు) జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నామా సురేంద్ర కుమార్, సిద్ధన రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మరియు ఏటిగట్టు ప్రధాన రహదారిపై ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం భారీ కేకును కట్ చేసి కొండబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేంద్ర కుమార్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ కష్టాల్లో ఉన్నవారికి చేయూతనిస్తూ వారికి అండగా ఉంటూ అనేకమంది. యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఎందరికో మార్గదర్శంగా నిలిచిన కొండబాబుకు ప్రజలకు మరింత సేవ చేసేలా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు .ఈ కార్యక్రమంలో కొండబాబు యూత్ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# డీఎస్సీ పై వైసీపీది రాజకీయ కుట్ర

**టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. జగదీశ్వర్ రెడ్డి**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1 (ప్రజా జ్యోతి)** డీఎస్సీ పై వైసీపీది రాజకీయ కుట్ర అని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల మీ తుగ్లక్ పాలనలో ఒక్కటంటే ఒక్క మెగా డీఎస్సీ ఇవ్వకుండా, 'జాబ్ క్యాలెండర్' అంటూ అబద్ధపు ప్రచారాలతో నిరుద్యోగ యువతను నట్టేట ముంచిన వైకాపా నాయకులకు, ఈరోజు డీఎస్సీ నియామకాల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సీఎం అయిన వెంటనే మొదటి సంతకం పెట్టి, ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది నిరుద్యోగులకు కేవలం 148 రోజుల్లోనే రికార్డు స్థాయిలో నియామకాలు పూర్తి చేశారు. అభ్యర్థులంతా ఎంపికై, నియామక పత్రాలు అందుకుని, ప్రస్తుతం ఆనందంగా స్కూళ్లలో ఉద్యోగాలు కూడా చేసుకుంటుంటే.. ఇప్పుడు వచ్చి కడపలో వైసీపీ నేతలు డీఎస్సీపై దొంగ ధర్నాలు, రాజకీయ డ్రామాలకు తెరలేపడం సిగ్గుచేటన్నారు . ఈ మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి జగన్ రెడ్డి అండ్ కో సానుభూతిపరులతో ఏకంగా 241 కోర్టు కేసులు వేయించినా, కూటమి ప్రభుత్వం ఎక్కడా చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా పూర్తి చట్టబద్ధంగా, పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేసిందని దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సంస్థ ఎజూ టూచీ ద్వారా కంప్యూటర్ ఆధారిత పరీక్ష (జడీ) విధానంలో, కట్టుదిట్టమైన నిఘా మధ్య ఈ పరీక్షలు జరిగాయి కాబట్టే గౌరవ కోర్టులు కూడా ఎక్కడా నియామకాలను అడ్డుకోలేదన్నారు. మెరిట్ లిస్టులు, ర్యాంకులు, క్యాస్ట్ కేటగిరీలతో సహా పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచి, ఎస్సీ వర్గీకరణ, మహిళా, దివ్యాంగుల రిజర్వేషన్లను పక్కాగా అమలు చేస్తుంటే.. మీ ఉనికిని కాపాడుకోవడానికి నిరుద్యోగ యువత పేరుతో మళ్లీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు రాజకీయ లబ్ధి కోసం ఇప్పటికైనా నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకోవడం, ఉపాధ్యాయులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని జగన్ రెడ్డి గారు డైరెక్ట్ చేసిన ఈ దొంగ ధర్నాల వెనుక ఉన్న కుట్రలను యువత గమనిస్తూనే ఉన్నారన్నారు. మీ గత అక్రమాలను,అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే ఈ ద్రావిడ ప్రాణాయామాలు తప్ప.. ఇందులో నిరుద్యోగులపై ప్రేమ



ఎక్కడా లేదని మీ రాజకీయ వేషాలకు బద్వేల్ నియోజకవర్గ యువతతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులంతా కలిసి వైకాపాకు తగిన బుద్ధి చెప్తారన్నారు.

## ప్రభుత్వ పాఠశాల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి

**- ఎంఈఓ రమణయ్య**



**దువ్వూరు,జూన్01( ప్రజా జ్యోతి)** దువ్వూరు మండల కేంద్రంలో జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ సోమవారం బడి పండుగ కార్య క్రమం నిర్వహిం చారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ ఉర్దూ స్కూల్, ఎంపీపీ మోడల్ ప్రైమరీ స్కూల్, ఎంపీపీ క్రిస్టియన్ క్వార్టర్స్,ఎంపీపీ హరిజనవాడ సంబంధించిన విద్యార్థులు,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఎంఈఓ-1 రమణయ్య మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రైవేటు విద్య భ్రమలో పడి ప్రభుత్వ విద్యకు దూరమవుతున్నారని,కావున ప్రభుత్వ విద్యా నాణ్యమైన విద్యగా ప్రతి సబ్జెక్టులో నైపుణ్యముతో పిల్లలకు ఉపాధ్యాయులు విద్యను అందిస్తారని ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలు పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని. ఈ సంవత్సరం దువ్వూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 85 శాతం మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులు అయినారని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయుటకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని వివరించారు. ఎంఈఓ -2 భాస్కర్ రాజు మాట్లాడుతూ ప్రైవేటు విద్యా ప్రభుత్వ విద్య గల సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆవుల శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మరియు మోడల్ ప్రైమరీ స్కూల్ కి చెందిన ఉపాధ్యాయులు,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్ల మున్సిపాలిటీ పగ్గాలు చేపట్టిన ఎం. చంద్రమోహన్



**బాపట్ల జూన్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మున్సి పాలిటీ నూతన కమిషనర్‌గా ఎం. చంద్రమోహన్ సోమవారం అధి కారికంగా బాధ్యతలు స్వీకరిం చారు. మున్సి పల్ కార్యా లయం లో జరిగిన కార్యక్రమంలో అధికా రులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజా సేవల మెరుగుదల, మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యతనిస్తూ సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నూతన కమిషనర్ రాకతో పట్టణాభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం చేకూరుతుందని అధికారులు, సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పరిపాలన, సేవల అందజేతలో బాపట్ల మున్సిపాలిటీ మరింత ముందంజలో నిలిచేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి జబ్బర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సి. హెచ్. కరుణతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెరిగిన ఎరువుల ధరను తగ్గించాలి.

**కల్తీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలి.**

**ఆంధ్రప్రదేశ్ రైతు (సంఘంఎఐకేయస్ డిమాండ్)**



**నంద్యాల:జూన్ =01 ప్రజాజ్యోతి** రాష్ట్ర సమితి పిలుపుమేరకు పెరిగిన ఎరువుల ధరలను తగ్గించి. 90 శాతం సబ్సిడీ ద్వారా నాణ్యమైన అన్ని రకాల విత్తనాలను అందించాలని జిల్లా కలెక్టర్ కుమారి గనియా గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కె భాస్కర్ జిల్లా రైతు సంఘం కార్యవర్గ సభ్యులు పి బాల నరసింహులు రామకృష్ణ రమణయ్య డి మౌలాలి పాల్గొన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది కాబట్టి ప్రభుత్వం సబ్సిడీతో ముందస్తుగానే రైతులకు, కౌలు రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు 90% సబ్సిడీ ద్వారా ఇవ్వాలి. నాణ్యతలేని విత్తనాలు, నాణ్యతలేని ఎరువులు, పురుగు మందులు అరికట్టాలి. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి వ్యవసాయ భూములు ఉన్న రైతులందరికీ సాగునీరు అందించాలి.

## గ్రామీణ ప్రాంతాలలో యువతను క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి

## బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె :జూన్=01 ప్రజాజ్యోతి** గ్రామీణ ప్రాంత యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలని బీసీ ఇందిరారెడ్డి అన్నారు ప్రతిభ ఉంటె చాలు సహకారం నేను అందిస్తా అంటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలనే సమున్నత లక్ష్యంతో శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి ఎన్నికల ప్రచార సమయంలో గ్రామ యువకులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఈ క్రమంలో బనగానపల్లె నియోజకవర్గ యువతను ప్రోత్సహించే ఉద్దేశంతో బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన 14 క్రికెట్ జట్లకు ఉచితంగా క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలి

**-సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి పార్టీ డిమాండ్**



**బుట్టాయగూడెం జూన్01(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం యుద్ధం అనే బూచిని చూపించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచివేసిందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి పార్టీ తీవ్రంగా విమర్శించింది. మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని ర్యాలీ చేసి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ రాధాకృష్ణ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసి జిల్లా నాయకులు కారం రాఘవ,ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కన్వీనర్ తగరం బాబురావు మాట్లాడుతూ పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించి,కృష్ణ గోదావరి బేసిన్ లో ఉన్న గ్యాస్ లో సగం రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం యుద్ధం అనే బూచిని చూపించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచిందని దీనివల్ల నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. నాలుగు దాఫాలుగా పెట్రోల్ డీజిల్ లీటర్ కు 8 రూపాయల చొప్పున ధరలు పెంచడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతిని ఉపాధి అవకాశాలు వేగంగా పడిపోతున్నాయన్నారు. అదేవిధంగా వాణిజ్య గ్యాస్ ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచడం వల్ల చిన్న చిన్న వ్యాపారస్తులు దివాలా తీసి ఎలా బతకాలో తెలియని అగమ్య గోచారంలో ఉన్నారన్నారు. యుద్ధం పేరు చెప్పి కేంద్రం దేశ ప్రజలను ముమ్మాటికి మోసం చేస్తుందని వారు అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం వ్యతిరేకిస్తూ రష్యా ఇరాన్ వద్ద పెట్రోలియం ఉత్పత్తులు గ్యాస్ కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మన కృష్ణ గోదావరి డెసిషన్ లో మనకు సమకూరుతున్న గ్యాస్ ప్రైవేటు కాంట్రాక్టర్లు అప్పగించి ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని అన్నారు. ఆ గ్యాస్ లో 50% మన రాష్ట్రానికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ రేట్లను తక్షణమే తగ్గించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల నాయకులు ఈపిచర్ల భూషణం,పి వై ఎల్ డివిజన్ అధ్యక్షులు కెచ్చెల పోతిరెడ్డి,ప్రగతి శీల మహిళా సంఘం నాయకులు కారం లక్ష్మి,పిడిఎస్యు జిల్లా నాయకులు బన్నే,వినోద్, పెసా కమిటీ కార్యదర్శి ఉపాధ్యక్షులు గుజ్జు రమేష్ బాబు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన చేనేత కుటుంబాలను ఆదుకోవాలి

**ప్రకృతి విపత్తు కింద చేనేత కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలి.**

**- ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వీరణాల శివ నారాయణ.**

**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** జమ్మలమడుగు నియోజకవర్గం నందు గత కొద్ది రోజులు క్రితం కురిసిన భారీ వర్షానికి ప్రజల జీవితాలు అతలాకుతలం అయ్యాయని ముఖ్యంగా చేనేత కుటుంబాలు సర్వం కోల్పోయారని,వారిని ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరనాల శివ నారాయణ తెలిపారు. సోమవారం నాడు వర్షానికి సర్వం కోల్పోయి నష్టపో యిన భదిత కుటుంబాలతో కలిసి జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం ఇంచార్జీ ఆర్డీవో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ గత కొద్ది రోజులు క్రితం కురిసిన భారీ వార్షికి చేనేత కార్మికులు చాలా నష్టపోయారని అన్నారు.గాడికి వారం రోజుకి అవుతున్నా అధికారులు ఎవ్వరు నష్టపోయిన చేనేత కుటుంబాలను పరామర్శించడానికి రాకపోవడం జరిగిన ఆస్తి నష్టాన్ని అంచనా వేయకపోవడం దారుణం అన్నారు.చరిత్రలో ఎప్పుడూ లేనంత విధంగా జమ్మలమడుగు లో గాలీ,వాన బీభత్సం విధ్వంసం సృష్టించింది అన్నారు.ఈ వర్షం భీభత్సం ప్రజలు తీవ్రంగా నష్టపో యారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చేనేత కార్మికుల ఇళ్లు తీవ్రంగా దెబ్బ తిన్నాయని,జీవనాధారం అయిన మగ్గాలు పూర్తిగా దెబ్బతిన్నాయని లక్షలలో ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. ఇప్పుడు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారని వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు.రెక్కాడితే కానీ డొక్కాడని చేనేత బతుకులను అటువంటి వారు ఇప్పుడు పనులు లేక పస్తులు ఉన్నారని అప్పులు తెచ్చి మగ్గాలు నడుపుకుంటున్న తరుణంలో వర్షం అపార నష్టం తెచ్చిందని ఇప్పుడు అప్పులు తీర్చాలా లేక చావాలా అన్న విధంగా చేనేతలు ఉన్నారని అన్నారు.వారిని పాలకులు,ప్రభుత్వ అధికారులు ఆదుకోవాలని వారీ పై బాధ్యత ఉన్నదని అన్నారు.అధికారులు తక్షణమే నష్టపోయిన చేనేత కార్మికుల కుటుంబాలను సందర్శించి సర్వే నిర్వహించి వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందే విధంగా చూడాలని ప్రభుత్వం కూడా చేనేతలు ఆదుకోవాలని డిమాండ్ చేసా రు. కార్యక్రమంలో యున్నైటెడ్ ఎలక్ట్రిటీ ఎంప్లాయిస్ యూని యన్ నాయకులు శ్రీని వాసు లు,చేనేత కార్మిక సంఘం నాయకులు రామకృష్ణ, పాల. నారాయణ, రామయ్య, బాషా, రమణయ్య, బాధిత కుటుం బాలు తదితరులు పాల్గొన్నారు.




## నూతన సీసీ రోడ్డు ప్రారంభించిన

**మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**



**బనగానపల్లె (సంజామల)ప్రజాజ్యోతి :జూన్ =01** సోమవారం నాడు బనగానపల్లె నియోజకవర్గంలోని సంజామల మండలం ముదిగేడు గ్రామంలో నూత న సీసీ రోడ్డు ప్రారంభో త్సవం మరియు ఒకటవ తారీకు పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర రోడ్డు రవాణా, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి గారికి ఆత్మీయ స్వాగతం పలికిన సంజామల మండల ప్రజలు ఈ కార్యక్రమంలో టిడీపీ పార్టీ ఆక్టీవ్ లీడర్ గాలేసాహెబ్ గారి అల్లిహుస్సేన్ ఆయన వెంట మండల ప్రజలు పెద్దఎత్తున పాల్గోన్నారు. మీ గాలేసాహెబ్ గారి అల్లిహుస్సేన్ హైకోర్టు అడ్వకేట్ । టీడీపీ పార్టీ ఆక్టివ్ లీడర్.

## పెదనర్సింగపేటలో తీరిన తాగునీటి సమస్య

**పంచాయతీ నిధులతో మంచినీటి మోటారుకు మరమ్మతులు**

**ఎంపీటీసీ మడకం నాగరాణి పూర్ణ చొరవతో గ్రామస్తులకు ఊరట**





**కూనవరం, జూన్ 01 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలంలోని వెంకటాయపాలెం పంచాయతీ పరిధిలోని పెదనర్సింగపేట గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది.గ్రామంలోని మంచినీటి మోటారు పాడవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఎంపీటీసీ సభ్యురాలు మడకం నాగరాణి పూర్ణ చొరవ తీసుకుని పంచాయతీ నిధులతో మరమ్మతులు చేపట్టించారు. మోటారును వెంటనే బాగు చేయించి గ్రామంలో తాగునీటి సరఫరాను పునరుద్ధరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఎంపీటీసీ మడకం నాగరాణి పూర్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో మడియం బాలరాజు, శ్యామల బాలరాజు, మడివి వీరభద్రం, సోడె చిన్నబాబు, కరక రమేష్, సోయం లక్ష్మయ్య, కరక రాజారావు, సరియం రాంబాబు, శ్యామల వెంకట్రావు తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మీకు డబ్బులు కావాలంటే మాకు డబ్బులు వేయండి

**హర్ష సాయి ట్రస్ట్ పేరుతో హల్చల్ చేస్తున్న వాట్సాప్ గ్రూప్**

**నమ్మి మోసపోయమంటున్న పలువురు బాధితులు**

**ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉంటున్న బాధితులు**




**బుట్టాయగూడెం జూన్01(ప్రజాజ్యోతి):** మీకు డబ్బులు కావాలా?అయితే మా నెంబర్ కు ఫోన్ ఫే చేయండి మీకు అంతకంటే ఎక్కువ డబ్బులు 5 నిమిషాలలో మీ అకౌంట్ లోకి చేస్తామంటూ ఒక వాట్సాప్ గ్రూప్ పలువురి సెల్ ఫోన్ లలోని హల్ ఛల్ చేస్తుంది.ఈ గ్రూపు కి అడ్మిన్ గా ఉన్నటువంటి వ్యక్తి ఈ మెసేజ్ లు పెడుతున్నారు.హర్ష సాయి ట్రస్ట్ ద్వారా రోజుకి 10 మంది పేదవారికి డబ్బులు వేస్తామని 2000 వేస్తే18500వేస్తామని 1000 వేస్తే 8500 వేస్తామని 500 వేస్తే 7500 వేస్తామని 200 వేస్తే 3000 వేస్తామని మెసేజ్ లు పెడుతూ పలువురిని వారి మాయలోకి తీసుకొని వెళ్తున్నారు.ఇలా డబ్బులు వారికి వేస్తే మళ్లీ వారు తిరిగి డబ్బులు వేసినట్టు కొన్ని స్క్రీన్ షాట్లు పెట్టి పలువురుని ఆకర్షిస్తున్నారు.దీనితో చాలామంది నిజమే అనుకొని వారి వ్యక్తిగత నెంబర్ కి డబ్బులు వేసిన వెంటనే ఆ నెంబర్ను బ్లాక్ చేసి హరషి సాయి ట్రస్ట్ వాట్సప్ గ్రూపు నుండి వెంటనే తొలగిస్తున్నారు.ఈ విధంగా అనేకమంది వీరి ఉచ్చులో పడి మోసపోతున్నారు.గ్రూప్ నుండి తొలగించిన వారిని ప్రజా జ్యోతి పలకరించగా వారు పై విధంగా మోసపోయినట్లు తెలియజేస్తున్నారు.మోసపోయింది 200ల 500ల 1000 ల 2వేల అనేది పక్కన పెడితే మోసపోవడం మాత్రం పక్కాగా అని తెలుస్తుంది.ఇలా మోసపోయిన వారు బయట ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉంటున్నారు.ఈ వాట్సాప్ గ్రూప్ లోని అనేకమంది ప్రముఖ రాజకీయ నాయకులు,పోలీసు శాఖ, వివిధ శాఖల వారు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఉన్నారు.ఇంకా ఎక్కువమంది మోసపోకుండా అధికారులు వెంటనే దీనిపై స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ని దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర




**గుంతకల్లు జూన్ 1 (ప్రజా జ్యోతి):** కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ కే. రామచంద్ర మోహన్ సతీసమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకు ని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, ఆలయ ఈవో మేడేపల్లి విజయ రాజు, ఆలయ అనువంశ ధర్మకర్త కె సుగుణమ్మ, ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు, వేద పండితులు, అర్చకులు దేవాదాయ శాఖ కమిషనర్ కి పూర్ణకుంభముతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి శేష వస్త్రములు, ప్రసాదము అందజేశారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. ప్రధాన గర్భగుడి నిర్మాణం, ప్రసాదాల పంపిణీ భవనం, కోనేరు నిర్మాణం, సమీపం లోని శివాలయ అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు ప్రధానంగా భక్తులు, దాతల సహకారంతో కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తు న్నారని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం కూడా అందేలా చర్యలు తీసుకోవా లని దేవాదాయ శాఖ కమిషనర్ కే. రామచంద్ర మోహన్ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతి నిధులు, భక్తులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నార్వే దేశంలో పర్యటిస్తున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల:జూన్ =01ప్రజాజ్యోతి** నార్వే దేశంలో నంద్యాల పార్లమెం ట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లు పర్యటిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి మహిళా ప్రతినిధి బృందంలో భాగంగా నార్వేలోని ఓస్లో నగరానికి సోమవారం చేరుకున్న సందర్భంగా సహచర పార్లమెంట్ సభ్యులు భరత్ , ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లను నార్వే లోని తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఆత్మీయంగా స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేకుండా ఒక కుటుంబంలా కలిసి ఉండటం తెలుగుదేశం పార్టీ ప్రత్యేకతఅని, అదే టిడిపి బలం.ప్రజాసేవే లక్ష్యంగా, ఐక్యతే శక్తిగా ముందుకు సాగుతున్న ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక అభినందనలుపుతున్నాం అన్నారు. ప్రాంతాలు వేరైనా... మనసులు ఒక్కటే. దేశాలు వేరైనా... తెలుగుదేశం కుటుంబం ఒక్కటే.” అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థుల సంచలన విజయం



**కడప, జూన్ 01 ప్రజా జ్యోతి** ఐఐటి -రూర్కి ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్--2026 ఫలితాల్లో బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ, పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం తమ విద్యార్థులకు అలవాటుగా మారిందని, జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో కూడా జాతీయ స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించడం గర్వకారణమని అన్నారు.బి. మధుకర్ -- ఆల్ ఇండియా ర్యాంక్ (ఏ ఐ ఆర్) 171 ఆర్యన్ కుమార్ -- ఏ ఐ ఆర్ 641 ఆర్. శ్యాంసుందర్ రెడ్డి --ఏఐఆర్ 1213వై. వెంకట ప్రణీత్ రెడ్డి -- ఏఐఆర్ 1709 జి. వెంకట జశ్వంత్ రెడ్డి -- ఏ ఐ ఆర్ 2000ర్యాంకులతోపాటు, 2000 లోపు ర్యాంకులు 5 మంది 5000 లోపు ర్యాంకులు 16 మందిమొత్తం 24 మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈ అద్భుత ఫలితాలతో బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాల రాయల సీమలోనే అగ్రగామి విద్యాసంస్థగా మరోసారి తన ప్రత్యేకతను చాటుకుందని ఆయన పేర్కొన్నారు. కళాశాల చైర్పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ, జేఈఈ అడ్వాన్స్డ్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీలలో ప్రవేశాలు పొంది, అక్కడ కూడా విశిష్ట ప్రతిభ కనబరిచి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లా డుతూ, తల్లిదండ్రుల సహ కారం, అధ్యాపకుల అంకి తభా వం, విద్యార్థుల క్రమశిక్షణ నిరంతర శ్రమ వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హేమచందర్, భాస్కర్ రెడ్డి, బషీర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భరోసా ప్రతి ఇంటికీ చేరేలా ప్రత్యేక పర్యవేక్షణ

**బొల్లాపల్లిలో పింఛన్ పంపిణీలో ఆర్డీవో**



**మార్టూరు జూన్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆదేశాల మేరకు మార్టూరు మండలం బొల్లాపల్లి గ్రామంలో సోమ వారం నిర్వహిం చిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని బాపట్ల ఆర్డీవో గ్లోరియ ప్రత్యక్షంగా పరిశీలించారు. లబ్ధిదారుల గృహాలకు వెళ్లి పింఛన్ల పంపిణీ తీరును తనిఖీ చేస్తూ, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారులతో మమేకమై వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో, పారదర్శకంగా అందేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. పింఛన్ పంపిణీ ప్రక్రియలో ఎలాంటి అంతరాయాలు లేకుండా, లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆర్డీవో, గ్రామ స్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. పింఛన్ పంపిణీ కార్యక్రమం సజావుగా, పారదర్శకంగా కొనసాగుతున్నట్లు ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీపై వైసీపీ అసత్య ప్రచారం చేస్తోంది

**కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి**



**బ్రహ్మంగారి మఠం-ప్రజా జ్యోతి జూన్ 1**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామకాల విషయంలో వైసీపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని ప్రభుత్వం,విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ మెగా డీఎస్సీ ద్వారా భారీ స్థాయిలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారు.ఈ ప్రక్రియను స్వాగతించాల్సిన ప్రతిపక్ష వైసీపీ రాజకీయ లబ్ధి కోసం ప్రజల్లో అపోహలు సృష్టిస్తోందని విమర్శించారు.గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ఇప్పుడు మెగా డీఎస్సీపై విమర్శలు చేయడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా నియామక ప్రక్రియను నిర్వహించిందని, అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుందని తెలిపారు.నిరుద్యోగ యువత వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని,వైసీపి చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని కానాల మల్లికార్జున రెడ్డి సూచించారు.రాష్ట్ర అభివృద్ధి,యువత భవిష్యత్తు కోసం టీడీపీ ప్రభుత్వం కట్టుబడి పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1 (ప్రజా జ్యోతి)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 12 మరియు 15వ వార్డుల శివానగర్ లలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. వృద్ధులు, వితంతువులు, దివ్యాం గులకు నెలనెలా అందుతున్న ఆర్థిక సాయం వారి జీవనానికి తోడ్పాటుగా నిలుస్తోందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎటువంటి జాప్యం లేకుండా పింఛన్లు అందేలా చూడటం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,